కర్నూలు | నంద్యాల
వార్త
21 నవంబర్ , 2024 గురువారం పేజీలు 4

# హెచ్ఆర్సీ, లోకాయుక్త కార్యాలయాలు కర్నూలులో ఉంటాయి

**- అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం : మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 20, ప్రభాతవార్త:**
కర్నూలు ప్రజల మనోభావాలను గౌరవించే చారిత్రాత్మక నిర్ణయం సిఎం చంద్రబాబు నాయుడు తీసుకున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. అమరావతి సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సి) లోకాయుక్త కార్యాలయాలు కర్నూలులోనే ఉంచుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారని తెలిపారు. హెచ్ఆర్సి, లోకాయుక్తా కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగించాలని రాయలసీమ ప్రజా ప్రతినిధులందరు సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల మనోభావాలు గౌరవిస్తు ఈమేరకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామన్న తమప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. తామందరం కలిసికట్టుగా ఉంటూ పటిష్టమైన సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం పనిచేస్తునే ఉంటామన్నారు. ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రక్రియ ప్రారంభమయిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలు ఒకదాని తరువాత మరోకటి నెరవేర్చుతూ ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజలందరు తమపై నమ్మకం పెట్టుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు.

# అడవి పిల్లి.. పిల్లల కలకళం..!

**- పులి పిల్లలు అనుకొని ఆందోళన**

**కొత్తపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:**
మండల కేంద్రం కొత్తపల్లి అడవి ప్రాంతానికి సమీపంలోని వరి పొలాల్లో బుధవారం నాలుగు అడవి పిల్లి పిల్లలు లభ్యం కలకళం రేపింది. కొత్తపల్లి గ్రామానికి చెందిన గోవిందు వరి పొలంలో గట్టులో ఉన్న నాలుగు అడవి పిల్లి పిల్లలు చూసి పులి పిల్లలు అనుకొని అటువైపు వెళ్లిన రైతులు కంగారు పడుతూ అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకొని అవి పులి పిల్లలు కావు పిల్లి పిల్లలని నిర్ధారించి వాటిని అక్కడే ఉంచి వాటికి రక్షణ కల్పించారు. కొంత సమయం తరువాత ఆ పిల్లల్లో రెండిటిని తల్లి పిల్లి తీసుకొని వెళ్లింది. మిగతా రెండు పిల్లి పిల్లలకు అక్కడే అటవీ అధికారులు రక్షణ కల్పించారు. తెల్లవారేలోపు మిగతా రెండు పిల్లి పిల్లలను కూడ తల్లితీసుకెళ్తుందని అటవీ అధికారులు చెబుతున్నారు. వరి పంటలో ఎలుకలు ఎక్కువగా ఉండడం వల్ల వాటిని ఆహారంగా సులభంగా తీసుకోవచ్చని వరిపొలాల్లో అడవి పిల్లులు స్థావరాలు ఏర్పాటు చేసుకుంటాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.



# అమ్మో..చలి..!

- క్రమంగా తగ్గుతున్న ఉష్ణోగ్రతలు ..
- చలితో వణికి పోతున్న జనాలు



**తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి.. చలితో ప్రజలు వణికిపోతున్నారు.. కొన్నిచోట్ల రాత్రి ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కి పడిపోయాయి. అప్పుడే చలికాలం వచ్చిందా .. అని అనుకునే లోపు చలి తీవ్రత పెరిగిపోయింది. దీంతో చలికాలం వచ్చింది అనుకోవడం మాని, అమ్మో.. చలి.. అనే పరిస్థితి వచ్చేసింది. కాగా కొన్నిచోట్ల దట్టమైన పొగమంచు, శీతల గాలులతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. దేశవ్యాప్తంగా చలికాలం ప్రారంభమైంది. సాయంత్రం 6:00 నుండి ఉదయం ఎండ వేడిమి వచ్చేవరకు చలి ఉంటుంది. కాగా చలి క్రమంగా పెరుగుతూ రాలేదు. ఒక్కసారిగా దాడి చేసినట్లు చలి తీవ్రత చూపిస్తోంది. దీంతో చిన్నారులు, వయసు పైబడ్డవారు ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక రాత్రి పూట పనులకు వెళ్లే కార్మికులు, రైతులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. చలికాలం ప్రారంభం నుంచే ఈ స్థాయిలో ఉంటే .. రాను రాను ఏ స్థాయిలో ఉంటుందనే భయం కూడా కనిపిస్తుంది.**



**కర్నూలు నవంబర్ 20 ప్రభాతవార్త :**
డిసెంబర్, జనవరి మాసాలలో చలి ఎంత తీవ్రంగా ఉంటుంది అనే భయం కనిపిస్తుంది . అయితే వాతావరణ శాఖ నిపుణులు మాత్రం చలి ఎప్పటిలాగే ఉంటుందని చెబుతున్నారు. వర్షాలు బాగా పడిన నేపథ్యంలో ఇటు భూగర్భ జలాలు పెరగడంతో పాటు, అటు చిన్న పెద్ద జలాశయాలన్నీ నిండుకుండల్లా ఉన్నాయి. దీంతో చల్లటి గాలుల తీవ్రత గతంతో పోలిస్తే ఎక్కువగానే ఉంటుంది.
చలికాలం వచ్చిందంటే చాలా జాగ్రత్తగా ఉండాలి. చలికాలంలో రోగనిరోధ శక్తి తగ్గి.. వ్యాధుల బారిన పడే ప్రమాదముంది. చాలా మంది జలుబు, దగ్గు, గొంతు నొప్పి, శ్వాసకోస సమస్యలు, అలర్జీతో బాధపడతారు. జలుబు, దగ్గు బారిన పడితే ఇక అంతే సంగతులు. ఇవి ఓ పట్టానా తగ్గవు. ఎన్ని మందులు వాడినా ఫలితం ఉండదు. అందుకే చాలా జాగ్రత్తగా ఉండాలి. చలిగాలులు, పొడి వాతవరణం కారణంగా ఇంట్లో ఉన్నా వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువ. అయితే, చలికాలంలో వేడి కోసం ప్రజలు ఏది పడితే అది తింటుంటారు. బజ్జీలు, పకోడీలు, వేయించిన ఆహారాలు ఇలాంటివి తింటుంటారు. అంతేకాకుండా కొందరు తినకూడని ఫుడ్స్ డైట్‌లో చేర్చుకుంటారు. ఈ ఆహారాలు తినడం వల్ల అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రోజుల్లో చాలా మంది ఫ్రిజ్‌లో పెట్టిన ఫుడ్, పండ్లను ఎక్కువ తింటున్నారు. ఇలా చేయడం కరెక్ట్ కాదంటున్నారు నిపుణులు. చలికాలంలో చల్లని ఆహారాలు తింటే ఆరోగ్యానికి ముప్పు ఎక్కువ. జలుబు, దగ్గు వచ్చే ప్రమాదముంది. అంతేకాకుండా గొంతులో కఫం పేరుకుపోతుంది. దీంతో.. దగ్గి దగ్గి ఊపిరాడదు. అందుకే ఈ సీజన్‌లో చల్లని ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. వేడి వేడిగా ఏదైనా సూప్‌లు, హెర్బల్ టీలు తాగితే మంచి ఫలితాలుంటాయి . చలికాలంలో డైరీ ప్రొడక్ట్స్‌కు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. పాల ఉత్పత్తులు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్ఫ్లమేషన్ లెవల్స్ పెరుగుతాయి. దీంతో.. ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఛాతీలో గురకకు దారితీయవచ్చు. అందుకే వింటర్ సీజన్‌లో మిల్క్ షేక్స్, స్మూతీస్ వంటి పాల ఉత్పత్తులను తగ్గించడమే మంచిదంటున్నారు నిపుణులు. వింటర్ సీజన్‌లో చాలా మంది ప్యాక్ చేసిన జ్యూస్‌లు తాగుతుంటారు. వీటి వల్ల ఆరోగ్యానికి మంచిదని భ్రమలో ఉంటారు. అయితే, ఇలాంటి జ్యూసులు తాగకూడదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఎందుకంటే వీటిలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. దీంతో.. శరీరంలో షుగర్ లెవల్స్ బాగా పెరుగుతాయి. శరీరం తక్షణ శక్తిని కోల్పోతుంది. వ్యాధులతో పోరాడే తెల్ల రక్తకణాల సామర్థం తగ్గుతుంది. దీంతో.. జలుబు, దగ్గు, కఫం వంటి సమస్యలతో బాధపడాల్సి వస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు..

# ఆర్వో నీరు.. ఆరోగ్యం బేజారు..!

**- గాలికి వదిలేస్తున్న నిబంధనలు**
**- తాగునీటిలో గణనీయంగా పడిపోతున్న లవణాలు**



**ఆలూరు రూరల్, నవంబర్20, ప్రభాతవార్త:**
నిజానికి పారి శ్రామిక రసాయనాలు, భారీ లోహాలు, పురుగు మందుల ద్రావకాలు వంటి కలుషితాలను ఆర్వో సాంకేతిక తాగునీటి నుంచి తొలగిస్తుంది. కానీ ఇదే సందర్భాల్లో ఆర్వో ఫిల్టర్ ఉపయోగించడంతో శరీరానికి అవసరమైన ఖనిజాలు పూర్తిగా తగ్గిపోతున్నాయి. ఇలాంటి నీరు తాగడం వల్ల అనారోగ్యాల పాలవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నా గ్రామాల్లో మాత్రం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పుట్టగొడుగుల్లా ఆర్వో ప్లాంట్లు పుట్టుకొస్తున్నాయి. ఏ గ్రామంలో చూసినా, ఏ వీధిలో చూసినా రెండు మూడు ఆర్వో ప్లాంట్లు దర్జాగా నిర్వహిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆర్వో ప్లాంట్ల నిర్వహణ పై కనీసం అవగాహనలేని కొంత మంది ఆర్వో ప్లాంట్ల నిర్వాహకులు నిర్వహించుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నీరు తాగడం వల్ల బీపీ, షుగర్ ఉన్న వ్యక్తులు ఆ మందులు బాడీకి పనిచేయకపోవడమే కాకుండా వేరే రోగాలు వస్తున్నాయని కొంత మంది సీనియర్ సిటిజన్స్ ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆర్వో ప్లాంట్ నుండి తీసిన నీటిని తాగిన వెంటనే మళ్లీ మళ్లీ దాహం వేస్తుంది. ఇలా ఎందుకు జరుగుతుందోనని తెలియడంలేదు. పదేళ్లకే థైరాయిడ్, కీళ్ల నొప్పులతోపాటు యుక్త వయస్సులోనే ఎముకలు గుల్లబారిపోతున్నాయి. 20 ఏళ్లకే కిడ్నీలో రాళ్లు, 25ఏళ్లకే తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సిన దుస్థితి గ్రామాల్లో నెలకొందని దీనంతటికి ప్రధాన కారణం టీటీఎస్, పీహెచ్‌లో లవణాల శాతం గణనీయంగా తగ్గిపోవడమేనని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. శుద్ధమైన తాగునీటిలో పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్(పీహెచ్) స్థాయి 6.5శాతం నుండి 8.5శాతం వరకు ఉండాలి. పీహెచ్ స్థాయి 6.5శాతం కంటే తక్కువగా ఉంటే ఆ నీటిలో యాసిడ్ ఉన్నట్లు లెక్క. ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ నిబంధనల ప్రకారం నీటిలో కరిగిన ఘన పదార్థాలు(టీడీఎస్) గరిష్ఠంగా 250పీపీఎం డబ్ల్యూహెచ్‌వో ప్రమాణాల ప్రకారం 300పీపీఎంలు ఉండాలి. కనిష్ఠంగా 100పీపీఎంలైన ఉండాలి. కాని ఆర్వో ప్లాంట్లల్లో నీటి పీహెచ్ 4శాతం తక్కువగా, టీడీఎస్ 20 నుండి 30పీపీఎం వరకు మాత్రమే ఉంటుంది. అంటే ఎలాంటి మినరల్స్‌లేని నీటిని ప్రజలు ఆరోగ్యకరమైన నీరుగా తాగుతున్నారు. తక్కువ పీహెచ్, టీడీఎస్ నీటిని తాగేందుకు రుచిగా ఉన్నా శరీరానికి ఏ విధంగా మేలు చేయకపోయినా ఆర్వో నీటిని తాగేందుకు అమాయక ప్రజలు బారులు తీరుతున్నారు. ఇదిలా ఉండగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్ట్స్ సూచించిన నిబంధనల మేరకు తాగునీటికి 47రకాల పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. వారానికి ఒకసారి ఆర్వో ప్లాంట్‌ను సంబంధిత అధికారులు చెక్ చేయాల్సి ఉంది. మూడు నెలలకొకసారైన నీటి పరీక్షలు వాటర్ ప్లాంట్ నిర్వాహకులు చేయాల్స ఉంది. ఈ నిబంధలన్నింటిని అధికారులు ఏమి పట్టించుకోకుండా మామ్ముళ్ల మత్తులకు అలవాటుపడిన అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్వో ప్లాంట్ల నీటిని తాగడం వల్ల ఎదురయ్యే అనర్థాల పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తారో లేదో వేచి చూడాలి.

# హంద్రీ నీవా నీటితో 68 చెరువులకు నీరు

**: పదవ తరగతి విద్యార్థుల వర్చువల్ తరగతులు**
**: హాస్టల్స్ లో కంప్యూటర్ ల్యాబ్‌లు**
**: ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు త్వరితగతిన భర్తీ**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు,నవంబర్ 20, ప్రభాతవార్త :**
హంద్రీనీవా నీటితో 68 చెరువులను నింపేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. విజయవాడ లో ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల సదస్సు లో చర్చించిన అంశాలపై వివిధ శాఖలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. 35 శాఖల అంశాలను సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు పలు అంశాల సమీక్షలో భాగంగా కలెక్టర్ హంద్రీనీవా నీటితో 68 చెరువులు నింపే కార్యక్రమం ప్రగతిని గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు..ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో 42 చెరువులను నింపాల్సి ఉందని, 10 ట్యాంకులను నింపడం జరిగిందని, మరో 13 ట్యాంకులు నింపే ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వివరించారు..చెరువుల నుండి నీటిని ఎందుకు వదలడం లేదని కలెక్టర్ ఆరా తీయగా, నిర్వహణ సిబ్బంది లేరని, ఇందుకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ వెంటనే జల వనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ తో ఫోన్ లో మాట్లాడారు. పైప్ లైన్ల నిర్వహణ సిబ్బంది కోసం నిధులు విడుదల చేయాలని కలెక్టర్ స్పెషల్ సిఎస్ ను కోరారు. పదవ తరగతి విద్యార్థుల కోసం వర్చువల్ తరగతులను వెంటనే ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓ ను ఆదేశించారు.. తొలుత పైలెట్ ప్రాజెక్టులో భాగంగా కొన్ని పాఠశాలల విద్యార్థులకు వర్చువల్ తరగతులను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు. తొలి దశలో అన్ని ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ఏపీఐఐసి కి సంబంధించి భూసేకరణ, మ్యూటేషన్లను పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఆదేశించారు.. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు నీటి సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.

# ఉపాధి హామీ పనుల్లో వేతనదారుల సంఖ్యను పెంచండి



**నంద్యాల, నవంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి**
ఉపాది మామీ పనుల్లో వేతనదారుల సంఖ్యను పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా కలెక్టరు రాజకుమారి యంపిడిఓ, ఎపిఓలను అదేశించారు. బుదవారము కలెక్టరేట్‌లోని యన్ఐసి వీడియో కాన్ఫరెన్సులో ద్వారా ఉపాది హామీ లక్ష్యాలు ఇల్ల నిర్మాణల ప్రతగిపై సమీక్షించారు. ఈ సవావేషములో డ్వామా పిడి జనార్దన్‌రావు, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, ఈఈ హరిహరగోపాల్‌తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ఉపాది మామీ పథకము కింద వేతదారులకు పనులు కల్పించడంలో పగిడ్యాలకొత్తపల్లె, అత్మకూరు,. డోన్,బేతంచెర్ల తదితర మండలాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయనరి గ్రామాలకు వెళ్లి మోటివేట చేసి వేతనదారుకలు పనులు కల్పించి వచ్చే వారానికి ప్రగతిని కనబరచాలన్నారు. ప్రతి కుటుంబానికి వందరోజుల పని దినాలు కల్పించడముతో కూడా వెనుకబడి ఉన్నారన్నారు. హర్టికల్చరు ప్లాటేషన్‌కు సంబంధించి 2900 ఎకరాలకు కాను 2200 ఎకరాలు పూర్తి చేవారని మిగిని 700 ఎకరాలు పెండింగులో వున్న మండలాలు వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టరు అదేశించారు గ్రామానికి రెండు ప్రకారము ఫారం ఫాండ్సు రూప్ వాటర హార్వెస్టింగ్ స్టకచ్చర్స్ నిర్మాణఖాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. 850 పశువుల షెడ్ల నిర్మానాలకు 751 షెడ్లకు మాత్రమే పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేస్తే 327షెడ్డు మాత్రమే గ్రౌండింగు అయ్యాయని మిగిలిన పశువుల షెడ్లు మూడురోజుల్లోగ్రౌండింగు కావాలని కలెక్టరు అదేశించారు. పూర్తయిన పనులకు మెటీరియల్ కాంపోనెంట్‌కింద ఎక్స్పెండెచర్ బుక్ చేస్తే నిదులు విడుదలవుతాయన్నారు. ఉపాది వేతన దారులకు సరాసరి వేతన రేటు పెరిగేలా పనులు కల్పించాలని చెప్పారు. అడిగితే తప్ప పనులు చేయలేని దృక్పథాన్ని మార్చుకొని ప్రగతి కనబరచాలని చెప్పారు.

**ఇళ్లనిర్మాణాలు వేగవంతము చేయండి**

ఇల్ల నిర్మాణాఈలు స్టేజ్ కన్వర్షన్ పూర్తి చేయడములో వెనుకబడి ఉన్నామని హౌసింగ్ డిఈలు, ఎఈలు ప్రత్యేక శ్రర్ద పెట్టి గీహాలు పూర్తి చేయాలని కలెక్టరు చెప్పారు. 3862గీహాల్లో 3141 గృహాలెఉ మాత్రమే పూర్తి చేశారని మిగిలిన గృహాలను వారం వారం స్టేజ కన్వర్షన్‌కు తీసుకొస్తూ పూర్తి చేయాలన్నారు.దొర్నిపాడు, నంద్యాల, అత్మకూరు మండలాల్లో గృహనిర్మాణాల్లో వెనుకబడి ఉన్నారనా న్నరు. మహానంది, మిడుతూరు పిరివెల్ల వెలుగోడు మండల్లో 90రోజుల హౌసింగ్ మ్యాండేస్ లో కూడా అశించిన మేర ప్రగతి లేదిన క్షేత్రస్థాయిలో తిరిగి లబ్దిదారులను మోటివేట్ చేస్తూ ప్రగతి తీసుకోస్తూ జిల్లాను మంచి స్థానములో ఉంచాలని చెప్పారు.

# పదవికే.. వన్నె తేవాలి

**- మంత్రి బిసి జనార్దనరెడ్డి**

**నంద్యాల, నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి**
ఎపి ఎన్విరాన్ మెంటు మేనేజ్‌మెంట్ కార్పరేషన్ పదవికే వన్నె తీసుకురావాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అన్నారు. రాష్ట్ర నామినెటెడ్ పదవులో పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని ఏపి ఎన్విరాన్‌మెంటు మేనేజ్‌మెంటు కార్పరేషన్ పదవి దక్కడము బుదవారము రాష్టం రోడ్డు భవనాల శాఖ మంత్రి సమక్షంలో బాద్యతలు చేపట్టారు. ఈకార్యక్రమాన్ని మంత్రి బిసి అహ్వానించారు అక్కడకు బిసి చేరుకోగనే బారీ స్వాగతము పలికారు., అనంతరము బిసి నేతృత్వంలో దినేష్‌రెడ్డి బాద్యతలు తీసుకున్నారు. ఈసందర్బమగూ మంత్రి మాటా ్లడుతే పదవికే వన్నె తీసుకునిరావాలని చెప్పారు.



# సమస్యలపై ముఖ్యమంత్రి తో చర్చించిన ఎంఎల్ఏ బుడ్డా

**: అభివృద్ధి సంక్షేమానికి సంబందించిన పలు అంశాలపై దృష్టి**
**: శ్రీశైలం నియోజకవర్గానికి అన్ని విదాలుగా కృషి చేస్తాం**



**ఆత్మకూరు,నవంబర్20, ప్రభాతవార్త:**
శ్రీశైలం నియోజకవర్గ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో అభివృద్ధి, సంక్షేమంతో పాటు పలు అంశాలపై కృషి చేసే విదంగా నియోజకవర్గానికి అన్ని విదులగా అభివృద్ధి నిధులు, రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టులు చెరువుల మరమ్మత్తులకు నిధులు కేటాయింపు అంశాలపై శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేకించి చర్చించిన్నట్లు సమాచారం. నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యా క్షత్రాలైన శ్రీశైలం, మహనంది, ఓంకార క్షేత్రాల ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించే విదంగా చొరవ తీసు కుంటున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో అంతర్గత రహదారులు, డ్రైనేజి కాల్వలు, సీసీ రోడ్లు, ఆత్మకూరు, సున్నిపెంట, ఇతర మండలాల ప్రజలకు మంచినీటి సమస్య శాశ్విత పరిష్కారం చూపే విదంగా కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో అసెంబ్లీ ముగిసిన తర్వాత పలు అంశాలను చర్చించిన్నట్లు తెలిసింది. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఆలయ అభివృద్ధి తోపాటు ఇతర ఆలయాలను కొత్త హంగులతో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నిధులు కేటాయింపు చేసే విదంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన్నట్లు తెలిసింది.

# 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**నంద్యాల హాస్పటల్,నవంబర్ 20,ప్రభాతవార్త:**
10వ తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని పురపాలక పాఠశాల, టెక్కె, పాఠశాలలను డి..ఓ. ఆకస్మిక తనిఖీలు చేశారు.ఉదయం ప్రార్థన సమయంలో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు విద్య, క్రమశిక్షణ, ఉత్తీర్ణతపై సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి 10వ తరగతి సిలబస్ గురించి, ఫలితాలు పెంపు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బ్రహ్మం, సి.ఆర్.పి.లు పాల్గొన్నారు.



## మానవ హక్కుల పై అవగాహన సదస్సు

**కొలిమిగుండ్ల, నవంబర్20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో బుధవారం మానవ హక్కుల పరిరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని ఆయన తెలియజేశారు. హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కంబగిరి స్వామి ఈ సమావేశంలో పాల్గొన్నారు. పలువురు వక్తలు మానవ హక్కులు, బాలల హక్కులు, విధులు, బాధ్యతలు, కష్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాలీశ్వరరెడ్డి, ఎంపిడివో ప్రసాదరెడ్డి, ఎంఈవో అబ్దుల్ కలాం, డాక్టర్ హరిచరణ్ రెడ్డి, ఉమామహేశ్వరి, సత్తనపల్లె బాబు, దస్తగిరి, హ్యూమన్ రైట్స్ గౌరవాధ్యక్షులు నరసింహులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిగులు భూములుగా ఉన్న మా భూములకు మోక్షమెప్పుడు

**- ఒకే భూమిని డబుల్ ఎం ట్రీ ఉంటే తొలగించలేరా**

**- కలెక్టర్‌కు ఇచ్చిన వినతి ఏమైంది**

**- టీడీపీ ఆలూరు మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పంపాపతి**

**హోళగుంద, నవంబర్20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని తమ పేరిట గల పొలాలను రెవెన్యూ అధికారులు తమ ఇష్టానుసారంగా మార్చి 1బీ అడంగల్ రాకుండా ఆ భూములను మిగులు భూములుగా 1బీ అడంగల్‌లో మార్చారని వాటి పై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండాపోయిందని టీడీపీ ఆలూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎస్.పంపాపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పొలాలకు సంబంధించిన రికార్డులు అన్ని సరిగ్గా ఉన్నా కూడా అధికారులు వారి పొలాలను పట్టా భూముల నుండి మిగులు భూములుగా మార్చడం ఏంటని ఆయన ప్రశ్నించారు. గతంలో దీని పై కర్నూలు కలెక్టరేట్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చామని అది కాకుండా స్థానిక రెవెన్యూ అధికారులకు సైతం గతంలో ఎన్నిసార్లు విన్నవించినా తమ పట్టా భూములను మిగులు భూములుగా ఉంచారని అసలు వారికి పట్టా భూములను ఈ విధంగా మిగులు భూములుగా మార్చడం వెనుక రెవెన్యూ అధికారుల తీరు ఏంటో అర్థంకావడంలేదని ఆయన ధ్వజమెత్తారు. దీని పై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎందుకు పట్టించుకోవడంలేదని దీని వల్ల తాము ఎంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆయన మండిపడ్డారు. అసలు అధికారులు తమ పట్టా భూముల విషయంలో మేమిచ్చిన వినతుల పై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తమకు తెలియడంలేదని ఆశ్చర్యానికి గురవుతున్నమన్నారు. అర్జీలు ఇచ్చి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇచ్చిన వినతుల పై రెవెన్యూ అధికారులు ఎందుకు లెక్కచేయడంలేదో తమకు తెలపాలన్నారు. అంతేకాకుండా ఎన్నో రెవెన్యూ రికార్డులు తారుమారు ఉన్నవాటికి మాత్రం అధికారులు అమ్యామ్యాలు తీసుకుని వాటిని రెవెన్యూ రికార్డులో తారుమారు చేస్తున్నారే తప్ప అన్ని ఉన్నా తమ భూములకు మాత్రం ఈ విధంగా కార్యాలయాల చుట్టు తిప్పుకోవడం ఏంటని ఆయన మండిపడ్డారు. ఇలాంటి మిగులు భూముల అంశాలు మండలంలోని చాలా ఉన్నాయని వాటిని పరిష్కరించే నాథుడేలేరని ఆయన ఎద్దేవా చేశారు. ఇది ఇలాగే కొనసాగితే ఖచ్చితంగా కార్యాలయం ఎదుట ధర్నా, ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తేదేపా సీనియర్ నాయకుడు ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రారు



**బనగానపల్లెరూరల్, నవంబర్20, ప్రభాతవార్త:** బనగానపల్లె ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.శ్రీనివాసులు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు. అలాగే అవుకు ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన రాముడు బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి సబ్‌రిజిస్ట్రార్లకు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వారి విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ వేముల రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే అర్జీలను త్వరగా పరిష్కరించాలి - ఏడీ మునికర్ణిన్

**ఆలూరు రూరల్, నవంబర్20, ప్రభాతవార్త:** రీ సర్వే అర్జీలను త్వరగా పరిష్కరించాలని జిల్లా భూ రీ సర్వే ఏడీ మునికర్ణిన్ సూచించారు. బుధవారం ఆలూరు సచివాలయం-1లో గ్రామ సచివాలయ స్వచ్ఛ సర్వేయర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రీ సర్వే అర్జీలను త్వరగా పరిష్కరించాలని అలాగే రైతులకు సంబంధించిన పొలాలను వెంటనే కొలతలు వేసి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీని పై రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. అలాగే విధుల పేరు చెప్పి ఫీల్డ్‌కు వెలుతున్నామని సమస్యలను పరిష్కరించడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారన్న విషయం నా దృష్టికి వచ్చిందని అలాంటి అధికారులను ఉపేక్షించేదిలేదని ఆయన అన్నారు. సరైన సమయానికి విధులకు హాజరై ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలంటూ ఆయన తెలిపారు. మీ పై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోవడం జరుగుతందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డీఐ విజయ్‌భాస్కర్, ఆలూరు మండల సర్వేయర్ అరుణజ్యోతి, దేవేంద్ర నాయక్, సచివాయ సర్వేయర్లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో అంతమొందించాలి

**- బీసీ ఇందిరారెడ్డి**

**బనగానపల్లెరూరల్, నవంబర్20, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో అంతమొందించడమే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చుకోవడమే తమ లక్ష్యమన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించి పచ్చదనం పెంపొందించి బనగానపల్లెను ప్లాస్టిక్ రహిత, హరిత నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి బీసీ ఇందిరారెడ్డి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు బనగానపల్లెలోని వివిధ వ్యాపార సంస్థలు, కళాశాలల్లో, పాఠశాలల్లో ప్లాస్టిక్ నిషేధం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేసి పార్లమెంట్‌కు బిల్లును పాస్ చేయాలి

**- ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి**

**ఆలూరు రూరల్, నవంబర్20, ప్రభాతవార్త:** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును పార్లమెంట్‌కు పాస్ చేయాలని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి డిమాండ్ చేశారు. బుధవారం ఆలూరులోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఎమ్మెల్యే విరూపాక్షి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వనందుకు మేం అసెంబ్లీలో లెవనెత్తే సమస్యలను మీడియా ద్వారా మా గళం విప్పుతున్నామని ఆయన అన్నారు. వాల్మీకులు ఎన్నో ఏళ్లుగా ఎస్టీ జాబితాలో చేర్చాలని పలు రూపాల్లో పోరాటాలు చేస్తున్నమన్నారు. ఇదే ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని చోట్ల వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్నారని కొన్ని చోట్ల బీసీలుగా ఉన్నారని కావునా కూటమిలో భాగంగా ఉన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపి వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. అలాగే వాల్మీకి, బోయలను పార్టీలకు అతీతంగా ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా చూడాలని ఆయన కోరారు. దీని కోసం ఎంతో మంది ప్రాణ త్యాగంచేసిన వారు ఉన్నారని గతంలో కూడా మా నాయకుడు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపారని ఆయన గుర్తు చేశారు. అయితే దీని పై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని, కేంద్రం ప్రభుత్వంలో కూటమి సభ్యులు ఉన్నారని ఇప్పటికైనా గట్టిగా ప్రయత్నించి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఆలూరు మండల కో కన్వీనర్ వీరేష్, మాజీ ఎంపిటిసి కిషోర్, పత్తికొండ రాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎస్ఐ బాలనరసింహులు**

**హోళగుంద, నవంబర్20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేదావతి(హగరి) నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హోళగుంద ఎస్ఐ బాలనరసింహులు అన్నారు. తెల్లవారుజామున 3గంటలకు వేదావతి నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్‌చేసి కేసు నమోదు చేశారు. ట్రాక్టర్లల్లో ఒకటి మార్లమడుగుకు, రెండు హోళేబీడు గ్రామానికి చెందిన ట్రాక్టర్లని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థులకు మంచి విద్యను అందించండి

**- జిల్లా విద్యాశాఖ అధికారి**



**బనగానపల్లె, నవంబర్20, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ఉపాధ్యాయులకు శాశ్వతమైన గుర్తింపు వస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈవో జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. బనగానపల్లె మండలం యనకండ్ల ప్రైమరీ యూపీ పాఠశాలలను డీఈవో జనార్దన్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్ల కొరత, అభివృద్ధి పనులు ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, నరసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్డీప్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సమగ్రాభివృద్ధి పంచాయతీ ప్రణాళిక పై శిక్షణ

**హోళగుంద, నవంబర్20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దహ్యాటా గ్రామంలో ఆర్డీప్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సమగ్రాభివృద్ధి, గ్రామ పంచాయతీ ప్రణాళికల పై శిక్షణ కార్యక్రమం రిసోర్స్ పర్సన్ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పుల ఆధారంగా అనుకూల చర్యలను పాటించడం పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా మంచి విషయమని ఆర్డీప్ సంస్థను కొనియాడారు. ప్రస్తుతం సమాజంలో నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో వాతావరణంలో మార్పులు రావడానికి కారణాలు వివరిస్తూ వాటికి సంబంధిత అనుకూల చర్యలు పాటించే విధంగా గ్రామసభ్యులకు వివరించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గురించి భారత రాజ్యాంగంలో 243 అధికరణం జీ ప్రకారం 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29అంశాలను పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక వనరులు వినియోగించడం, వాటి విధి విధానాల పై ఆర్డీప్ సంస్థ నాగరాజు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వైస్ సర్పంచ్, వార్డుమెంబర్లు, గ్రామ ప్రజలు దానప్ప, సోమగౌడ్, అరవింద్, వీరభద్ర పాల్గొన్నారు.

## ధాన్యం దిగుబడిని నిర్ధారించేందుకే పంటకోత ప్రయోగాలు

**నంద్యాల టెక్కె, 20 నవంబరు, ప్రభాతవార్త:** ధాన్యం దిగుబడిని నిర్ధారించేందుకే పంటకోత ప్రయోగాలు వ్యవసాయ శాఖ చేపట్టిందని వ్యవసాయ శాఖ కార్యాలయ డీఈఎస్ఓ ఏడీ ఓబులేసు, ఏఎస్ఓ ఎ.ప్రహ్లాద తెలిపారు. నంద్యాల మండలంలోని చాపిరేవుల గ్రామంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వరి పంట దిగుబడిని పంటకోత ప్రయోగాల ద్వారా పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం దిగుబడిలో పంటకోత ప్రయోగాలు చాలా ముఖ్యమైనవని ఇందులో కొంత రైతులు తమ అవసరాలకు ఉంచుకోగా మిగతా ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు విక్రయించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎక్స్‌పెరిమెంట్-2లో 17.600కేజీలు, ఎక్స్‌పెరిమెంట్-4లో 20.660కేజీలు ఫాం-2లో నిర్వహించామని సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈఓ మణిమోహన్‌రెడ్డి, వీఆర్ఓ టి.బాలన్న, గ్రామ ఉద్యానవనశాఖ కార్యాలయ అసిస్టెంట్ బి.జేత శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## చిరు, వీధి వ్యాపారుల జీవనోపాధికి రక్షణ కల్పించాలి

**నంద్యాల టెక్కె, 20 నవంబరు, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో చిరు, వీధి వ్యాపారుల జీవనోపాధికి రక్షణ కల్పించాలని సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్ష కార్యదర్శులు మహబూబుబాషా, ఎం.చిన్న ఉమామహేష్‌లు కోరారు. చిన్న, వీధి వ్యాపారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని నంద్యాల పట్టణంలోని మధుమణి ఆస్పత్రి సమావేశ భవనంలో జరిగిన సమావేశంలో బుధవారం ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా డాక్టర్ గుర్రాల రవికృష్ణ, గౌరవ సలహాదారులుగా న్యాయవాది వెదుర్ల రామచంద్రరావుతో పాటు అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చిన్న, వీధి వ్యాపారుల సంక్షేమం కోసం, వారి హక్కులను కాపాడడం కోసం సంఘం కృషి చేస్తుందని తెలిపారు. 2014 కేంద్రం ప్రకటించిన వీధి వ్యాపారుల జీవనోపాధి రక్షణ చట్టం ప్రకారం ప్రతి పట్టణంలో వెండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. మెప్మా ఆధ్వర్యంలో వ్యాపారుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసి కూడళ్లల్లో వెండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. వ్యాపారులు ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## 20 విద్యార్థులకు కాపీరైట్ పుస్తకాలు అందజేత

**బండిఆత్మకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:** మండలంలోని సంతజూటూరు ప్రాథమిక పాఠశాలకు నంద్యాల రోటరీ క్లబ్ వారు రూ.3 వేల విలువ గల కాపీరైట్ పుస్తకాలు అందజేశారు. బుధవారం ఎంఈఓ యశోధా, ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు విద్యార్థులకు రోటరీక్లబ్ వారు పంపిన కాపీరైట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల రోటరీక్లబ్ యాజమాన్యానికి ఈకార్యక్రమంలో తెలిపారు. ఈకార్యక్రమంలో సిఆర్పీ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నతి ద్వారా ఉపాధి కూలీల కుటుంబాలకు జీవనోపాధి

**కొత్తపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఉన్నతి పథకం ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలోని కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తామని ఉపాధి హామి ఏపీఓ హరికృష్ణ సూచించారు. బుధవారం స్థానిక ఉపాధి హామి కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతి పథకం ద్వారా ఉపాధి హామి పథకంలో 100 పనిదినాలు పూర్తి అయిన కుటుంబంలో ఒకరికి శిక్షణ ఇచ్చి జీవనోపాధి కల్పిస్తామన్నారు. మూడు నెలలు శిక్షణ పొందే వ్యక్తికి రోజుకు రూ.300లు వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. మండలంలో ఎన్ని కుటుంబాలు వంద పనిదినాలు పూర్తిచేసుకున్నాయో గుర్తించి లెబర్ రిపోర్టు పక్కగా ఉంచాలన్నారు. అదేవిధంగా హార్టికల్చర్ ద్వారా రైతులు నాటిన మొక్కలు ఎన్ని ఉన్నాయో ఎన్ని చనిపోయాయో సర్వేచేసి క్యాప్చర్ చేయాలని వివరించారు. ఈకార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో రాజునాయక్, ఏసీ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతో విజ్ఞానం పెంచుకోవచ్చు

**-గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తిరివీధి సాయిప్రసాద్**

**వెల్దుర్తి, నవంబర్20, ప్రభాతవార్త :** గ్రంథాలయాలతో విజ్ఞానం పెంచుకోవచ్చని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ తిరివీధి సాయిప్రసాద్ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈనెల14 నుంచి 20వ తేది వరకు 57వ గ్రంథాలయ వారోత్సవాలు ఛైర్మెన్ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రంథాలయాధికారిణి కవితబాయి అధ్యక్షతన నిర్వహించారు. ఈ ముగింపు వారోత్సవాల్లో భాగంగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా విజయవాడలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్న వెల్దుర్తికి చెందిన హిందీ ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్‌ను బుధవారం శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖాజాబేగ్ మాట్లాడుతూ పట్టుదల, కసి ఉంటే విజయం మీ సొంతమన్నారు. మీరు చదువులో రాణించాలని పదవులే మిమ్మల్ని వెతుకు క్కుంటూ వస్తాయన్నారు. సాయిప్రసాద్ మాట్లాడుతూ ఇంట్లో తల్లితండ్రులను, బడిలో గురువులను నిత్యం నమస్కరించాలని వారి ఆశీర్వాదాలే మీ బంగారు భవిష్యత్‌కు బాటలు పడతాయన్నారు. హరిసింహానాయుడు మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో మంచిని ఆస్వాదించాలని చెడును దూరం చేసుకోవాలని చెడు స్నేహాలు వద్దని హితవు పలికారు. అనంతరం ఈ వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న విజేతలకు, పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థినికి షీల్డులు, ప్రోత్సాహక బహుమతులు అతిథుల చేతుల మీదుగా అందజేశారు. వారికి బిస్కెట్లు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ తిరివీధి సాయిప్రసాద్, గ్రంథాలయాధికారిణి కవితబాయి, హిందీ ఉపాధ్యాయుడు ఎం.ఖాజాబేగ్, హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు హరిసింహానాయుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఖాదర్‌బాష, సినీనటుడు దివాన్‌వలి, డైరెక్టర్ రోబో సుధాకర్, శ్రీ విద్యానికేతన్, సత్యసాయి, బాలికల వసతిగృహ ఉపాధ్యాయులు రేణుక, పరుశరాముడు, విద్యార్థినీలు, భాగ్యలక్ష్మీ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**నందికొట్కూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:** పట్టణంలోని నీలిషికారి కాలనీలో నాటు సారా అమ్ముతున్న షికారి ఇశ్రామ్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లుగా ఎక్సైజ్ శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. బుధవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు చేస్తుండంగా రాబడిన సమాచారం మేరకు నీలిషికారి కాలనీ సారా అమ్ముతున్న వ్యక్తి నుంచి 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని అతనిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుగా సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జుఫుల్లా, సిబ్బంద పద్మనాభం, శంకర్ నాయక్, సుధీర్, శివన్న, మధుప్రసాద్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## నేడు డైల్ యువర్ డియం

**నందికొట్కూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఈ నెల 21న నందికొట్కూరు ఏ.పి.యస్.ఆర్.టి.సి. డిపో మేనేజర్ ప్రయాణికులతో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డైల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా డిపో మేనేజర్ జి.వి.నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. కావున ప్రయాణికులు మరియు పట్టణ ప్రజలు విరివిగా పాల్గొని తమ అమూల్యమైన సలహాలు, సూచనలను, తీసుకోవలసిన చర్యలను ఫోన్ ద్వారా తెలిపి ఆర్టీసీ అభివృద్ధికి 99592 25799 ఫోన్ చేసి మెరుగైన సౌకర్యాలు అందించేందుకు తోడ్పడాలని ఆయన తెలిపారు.

## సిల్వర్ జూబ్లీ కళాశాల తెలుగు అధ్యాపకురాలికి అరుదైన అవకాశం

**కర్నూలు విద్య, నవంబర్ 20, ప్రభాతవార్త:** దోహా ఖతర్, ఆంధ్ర కళావేదిక దోహా ఖతర్ మరియు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి ఆధ్వర్యంలో 2024 నవంబర్ 2, 23 తేదిల్లో జరుగుతున్న 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో పత్ర సమర్పణ " స్త్రీ జీవన సమరానికి తార్కాణం-వెండి మేఘం" అనే అంశం మీద పత్రాన్ని సమర్పించడానికి అవకాశం వచ్చినందుకు కళాశాల అధ్యక్షులు డా.వి వి సుబ్రమణ్యం కుమార్ ఉప అధ్యక్షులు డా.బిఆర్ ప్రసాద్‌రెడ్డి క్లస్టర్ యూనివర్సిటి ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్, రిజిష్టర్ డా.కె వెంకటేశ్వర్లు అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎస్ఐ దిలీప్ కుమార్**



**ఆలూరు, నవంబరు 20, ప్రభాతవార్త :** ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ దిలీప్ కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్ కుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నుండి బదిలీలో భాగంగా ఆలూరు పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐగా రావడం జరిగిందన్నారు. అలాగే మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. మట్కా, పేకాట, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన దిలీప్‌కుమార్‌ను పలువురు మర్యాద పూర్వకంగా కలిసి ఆయన శాలువా, పూలమాలలతో స్వాగతం పలికారు.

## లోకాయుక్త,హెచ్‌ఆర్‌సిని అమరావతికి తరలిస్తే ఉద్యమాలు చేపడతాం..!

**:- విధులు బహిష్కరించి న్యాయవాదులు నిరసన**

**పత్తికొండ, నవంబరు 20, ప్రభాతవార్త**

లోకాయుక్త, హెచ్‌ఆర్‌సి(మానవ హక్కుల కమీషన్)తో పాటు వక్ఫ్‌ట్రిబ్యునల్‌లను రాష్ట్ర ప్రభుత్వం అమరావతికి తరలిస్తే ఉద్యమాలు చేపడతామని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి రంగస్వామి అన్నారు. బుధవారం పత్తికొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నాలుగు స్థంబాల దగ్గర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రంగస్వామి, న్యాయవాదులు హుల్తెన్న, నాగభూషణంరెడ్డి, అశోక్‌కుమార్‌లు మాట్లాడుతూ కర్నూలులో ఉన్న లోకాయుక్త, మానవ హక్కుల కమీషన్ కార్యాలయాలతో పాటు వక్ఫ్ ట్రిబ్యునల్‌లను అమరావతికి ప్రభుత్వం తరలించడాన్ని విరమించుకోవాలన్నారు. శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో వెనుకబడిన కర్నూలులో ఈ కార్యాలయాలు ఏర్పాటు చేశారని వివరించారు. ఈ కార్యాలయాలు అమరావతికి తరలించడాన్ని వ్యతిరేకిస్తూ కర్నూలు, అనంతపురం జిల్లాల బార్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఇప్పటికే నిరసనలు చేపట్టామని తెలిపారు. కర్నూలు మంత్రి టీజీ భరత్‌తో పాటు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు ఈ కార్యాలయాలు తరలిపోకుండ చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యాలయాలను అమరావతికి తరలిస్తే కర్నూలుకి అన్యాయం చేసిన వారవుతారన్నారు. ఈ కార్యాలయాలు అమరావతికి తరలించడం ఆపకపోతే ప్రజాసంఘాలతో పాటు ప్రజలను చైతన్యపరచి మున్ముందు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, మల్లికార్జున, హుల్తెన్న, నాగభూషణంరెడ్డి, న్యాయవాదులు రమేష్‌బాబు, ప్రసాద్‌బాబు, సూరజ్‌నబీ, సుధాకృష్ణ, నెట్టేకల్లు, రఘు, శేఖర్, ఇలియాస్, మధుసూదన్, రాజవర్ధన్, మధు, హరికృష్ణ, నారాజు, రవితేజ, నాగభూషణం, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## కప్పట్రాళ్ల బొజ్జమ్మకు శుభాకాంక్షల వెల్లువ..!

**దేవనకొండ, నవంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్ర వాల్మీకి/బోయ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన కప్పట్రాళ్ల బొజ్జమ్మకు నాయకులు, కార్యకర్తల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం పి కోటకొండ, బెల్లందొడ్డి, తెర్నేకల్, ఎమ్మిగనూరు, గుడిమిరాళ్ల గ్రామాలకు చెందిన కార్యకర్తలు చెన్నయ్య, తిరుమలేష్, ఈరన్న, పరమేష్, రాఘవేంద్ర, పాండు, భాస్కర్, రామమూర్తి, తిరుపతయ్య, భాష తదితరులు రాష్ట్ర వాల్మీకి, బోయ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**ఆదోని, నవంబరు 20, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో లైబ్రరీ నందు ఈ నెల 14వ తేదీ నుండి జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయని గ్రంథాలయ అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ మురళీమోహన్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసి గ్రంథాలయాల ఆవశ్యకతను తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ బాలస్వామి, అయ్యప్ప, మధు, రామకృష్ణ, హరిప్రసాద్, ఎర్రిస్వామి, అసిస్టెంట్ లైబ్రేరియన్ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## 13,107ఎకరాల్లో పంటనష్టం..

**- 9,560మంది రైతులతో జాబితా ప్రదర్శన - 24లోపు జాబితాలో తప్పులుంటే సరిచేసుకోవాలి**

**పెద్దకడుబూరు, నవంబరు 20, ప్రభాతవార్త :** ఖరీఫ్ 2024పంటలకు సంబంధించి నష్టపోయిన పంటల ప్రాథమిక జాబితాను మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించడం జరిగిందని రైతులు ఈ జాబితాను పరిశీలించుకుని తప్పులుంటే ఈ నెల 24వ తేదీలోపు వ్యవసాయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి సరి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2024కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పెద్దకడుబూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిందని దానికి అనుగుణంగా వర్షాధారం కింద పండించిన పత్తి, వేరుశనగ, ఆముదం, సజ్జ పంటలను చేరుస్తూ ప్రాథమిక పంట నష్ట జాబితాను తయారు చేసి అన్ని రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. మండలంలో దాదాపు 13,107ఎకరాల్లో పంటనష్టం జరిగిందని, 9,560మంది రైతులకు సంబంధించి నష్టపోయిన పంట జాబితాను సిద్ధం చేశామని ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులు ఆర్‌బికె కేంద్రాల దగ్గరకు వెళ్లి జాబితాను పరిశీలించుకుని తప్పులుంటే వ్యవసాయ సిబ్బంది దగ్గర సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది శ్వేత, ఇందు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## న్యాయ సంస్థలు తరలిస్తే సహించం

**- కూటమి ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి హెచ్చరిక**



**నంద్యాల, నవంబర్ 20, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి కోసం కర్నూలులో న్యాయ సంస్థను ఏర్పాటు చేసింది. ఇప్పుడు వాటిని అమరావతికి తరలించేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తే సహించేది లేదని బుధవారం వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ నంద్యాల అధ్యక్షులు ప్రతాపరెడ్డి ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈసందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ లోకాయుక్త, మానవహక్కుల కమిషనర్ తదితర సంస్థలను అమరావతికి తరలించేందుకు కూటమి ప్రభుత్వం తరలించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని కోస్తాలో ఉంటే హైకోర్టు రాయలసీమలో ఉండాలనే విషయాన్ని కూటమి ప్రభుత్వానికి తెలియలేదా అన్నారు. హైకోర్టు ఈప్రాంత ప్రజల హక్కు అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కర్నూలును రాజధానిగా ఒక బెంచ్ రాష్ట్ర మానవహక్కుల కమిషన్, లోకాయుక్త ఎయిమ్స్ ట్రిబుల్‌ఐటి తదితర సంబంధ సంస్థలను ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పుడు ఈ సంస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలగించాలని చూడడం సరికాదన్నారు. ఆయనకు రాయలసీమ ప్రగతిపై చిత్తశుద్ధి ఉంటే కర్నూలులో హైకోర్టు ఎందుకు ఏర్పాటు చేయలేదని సూటిగా ప్రశ్నించారు. ఈప్రాంత ప్రజలను దృష్టిలో వుంచుకొని న్యాయస్థానం తరలింపు నిర్ణయాన్ని వెంటను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కర్నూలుకు న్యాయరాజధాని ఏర్పాటు చేయకపోగా మానవహక్కుల కమిషన్ లోకాయుక్త కోర్టును కూడ అమరావతికి తరలించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై న్యాయవాదులు, రాయలసీమ వాదులు ఏవరు సహించరని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు.

## అనంత డిగ్రీ కళాశాలలో 26న జాబ్ మేళా

**ఆళ్లగడ్డ, నవంబర్ 20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆళ్లగడ్డ శాసన సభ్యులు భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలోని అనంత డిగ్రీ కళాశాలలో ఈనెల 26న జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ అనంత రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం తమ కళాశాలలో జాబ్ మేళాకు సంబంధించిన ఫ్లైయర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈజాబ్ మేళాలో 6 ప్రైవేట్ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు. హేటరోలాబ్స్, బ్లూస్టార్ క్లైమేటిక్ లిమిటెడ్, డైకిన్ ఇండియా లిమిటెడ్, ఎల్ అండ్ టి కన్స్ట్రక్షన్స్, ఐసన్ ఆటో పార్ట్స్ ఇండియా లిమిటెడ్, ఏటిఎం స్కిల్ అకాడమి తదితర కంపెనీలని తెలపారు. జాబ్ మేళాలో 10వ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బిటెక్, పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. విద్యార్హత పత్రాలతో హాజరుకావాలన్నారు. వివరాలకు 8790895790, 9701303790లను సంప్రదించాలన్నారు

## మానవత్వం చాటుకున్న ఉపాధ్యాయులు

**- తోటి ఉపాధ్యాయుడికి రూ.3లక్షలు ఆర్థిక సహాయం**

**పెద్దకడుబూరు, నవంబరు 20, ప్రభాతవార్త**

తోటి ఉపాధ్యాయుడు ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకున్న ఉపాధ్యాయులు చేయిచేయి కలిపి రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌టియు నాయకులు ప్రసన్నరాజు, వెంకటేశ్వర్లు బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మిగనూరు బాలికల ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న నాటూరి నీలకంఠకు బ్రెయిన్‌లో రక్తనాళాల సమస్యతో కర్నూలులోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకున్న ఉపాధ్యాయులు చేయిచేయి కలిపి రూ.3లక్షలు పోగుచేసి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. తోటి ఉపాధ్యాయుడికి ఆరోగ్యం సరిగా లేదని తెలుసుకున్న ఉపాధ్యాయులు మానవత్వంతో స్పందించి తమవంతు ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఉపాధ్యాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోకారి, జనార్ధన్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, మహమ్మద్ షఫీ, బసవరాజు, బాబయ్య, ఎల్లప్ప, అడివన్న, సిద్దలింగమూర్తి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.50 లక్షలతో డ్రైనేజి పనులు ప్రారంభం

**చాగలమర్రి, నవంబర్ 20, ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలో రూ.50 లక్షల ఉపాధి నిధులతో మురికికాల్వ నిర్మాణ పనులను రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్‌బాష, 4వ ఎంపిటిసి ఇంచార్జీ జట్టి నాగరాజులు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజీ సమస్యలేకుండా చేసేందుకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సహకారంతో రూ.50 లక్షలతో డ్రైనేజీ పనులు చేపట్టామన్నారు. ఈపనులు బిసి బాలికల వసతి గృహం నుండి లోకేష్ మిల్లు వరకు చేపట్టామన్నారు. భూమా అఖిల ప్రియ సహకారంతో పట్టణంలో ఇప్పటికే సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని మరింత అభివృద్ధి పనులు త్వరలో చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి ఉశేన్‌వలి, మౌలాలి, హానిఫ్, జల్సా గౌస్, జట్టి సురేష్, ప్రసాద్, కుమార్, రాజేష్, మహబూబ్‌పీరా, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన వైకాపా మహిళా కార్యకర్తకు సాయం..

**కోసిగి, నవంబరు 20, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దళవాయి ఉలిగమ్మ వైకాపా మహిళా కార్యకర్త కుటుంబానికి ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లావైకాపా కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు..బుధవారం కోసిగిలోని మృతురాలి స్వగృహంలో ఉన్న పార్థీవదేహంనుమురళీమోహన్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లలర్పించారు.. మృతురాలు దళవాయి ఉలిగమ్మ కుటుంబానికి ఎంఎల్ఏ బాలనాగిరెడ్డిఅండగా ఉంటాడని కుటుంబ సభ్యులను ఓదార్చారు..అంతేకాక ఉలిగమ్మ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని ఎంఎల్ఏ తెలిపారన్నారు..

వీరితో పాటు వైకాపా నాయకులు నాడిగేని నాగరాజు, మఠం జగదీష్ స్వామి, మంగమ్మ, ఎస్సీ అంజీ, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు..

# ఇష్టానుసారంగా.. ఫీజులు వసూలు..!

**– తల్లిదండ్రులపై మోయలేని భారాలు..**
**తుగ్గలి, నవంబరు 20, ప్రభాతవార్త**

విద్యాసంస్థలు వ్యాపార సంస్థలుగా మారి నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజు దోపిడీ చేస్తున్నారు. సంపాదనే ధ్యేయంగా ప్రైవేటు పాఠశాలల యజమానులు కొత్త ఆలోచనలతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారు. ప్రైవేటు పాఠశాలల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నా అడ్డుకట్ట వేయాల్సిన విద్యా శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని నోవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల ఫీజును సుమారు రూ.1000లకు పైగా వసూలు చేస్తున్నట్లు ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అదేంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆ పాఠశాల హెడ్మాస్టర్ తిప్పయ్యను ప్రశ్నిస్తే గత విద్యా సంవత్సరం కంటే ఈ ఏడాది విద్యా సంవత్సరం ఫీజును తక్కువనే కట్టించుకున్నామని సమాధానం ఇవ్వడం జరిగిందని తెలిపారు. గతంలో తాము పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఫీజును విద్యార్థుల వద్ద నుండి రూ.1250లు వసూలు చేయడం జరిగిందని తెలిపారన్నారు. పాఠశాల మొదలైన నాటి నుండి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆర్థికంగా పీల్చుకు తినడమే లక్ష్యంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. అయినప్పటికీ విద్యార్థులకు సరైన బోధన అందుతాలేదని,కొన్ని సబ్జెక్టుల టీచర్లు కూడా లేరంటూ మండిపడ్డారు. పిల్లలకు ఉన్నత విద్యను అందించడం కోసం తల్లిదండ్రులు కడుపు మాడ్చుకుని రూపాయి రూపాయి కూడబెట్టి ఫీజులు




చెల్లిస్తున్నామన్నారు. సంపాదననే ధ్యేయంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వ్యాపార సంస్థలుగా మారి విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం విద్యాసంస్థలను నడుపుతున్నాయని విద్యాహక్కు చట్టాలను ధిక్కరించి అధిక ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. నెలనెల వారి ముడుపు ప్రైవేటు యాజమాన్యం నుండి ముడుతున్నాయేమోనని విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అందుకే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి పాఠశాలలపై సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్యాలకుర్తిలో పొలం పిలుస్తోంది

**కోడుమూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని రైతులు బావులు,బోర్ల కింద సాగు చేసిన వేరుశనగ పంటలను మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ పరిశీలించారు. అలాగే వర్షాధారం కింద సాగు చేసిన పంటలను కూడా పరిశీలించారు. ఈ పంటలను ఆశించే చీడ పురుగుల నివారణలకు సంబందించిన పురుగుల మందుల వాడకాలను గురించి రైతులకు వివరించారు. వేరేశనగ పంటలల్లో పచ్చపురుగ నివారణకు రైతులు వినియోగించాల్సిన మందుల వాడకాలపై వ్యవసాయ అధికారి రవిప్రకాష్ చైతన్యవంతులను చేశారు. అదే విధంగా పప్పుశనగ పంటలల్లో కుళ్లు,ఎండు తెగుళ్ల కనిపిస్తున్నాయని వీటి నివారణకు ఎకరాకు కాపర్ ఆక్సిక్లోరెడ్ 600 గ్రాములతో పిచ్చికారి చేయాలని సూచించారు. అదే విధంగా రైతులకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని రబిలో వేసిన పంటలకు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి బాలస్వామి,రైతు సేవా కేంద్రం సిబ్బంది సుకన్య,మహమ్మద్,రఫీ,ఎంపిటీసీ సభ్యులు సందప్ప,రైతులు వెంకటేశ్వరరెడ్డి,ఆంజినేయులు,దామోదర్‌రెడ్డి,సాలే లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## తల్లులు తమ పిల్లలకు నిర్ధేశించిన ప్రకారం టీకాలు వేయించాలి

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 20, ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లలకు నిర్ధేశించిన ప్రకారం తప్పకుండా టీకాలు వేయిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి వైరస్‌లకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని డెమో శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ముజఫర్ నగర్ పట్టణ ఆరోగ్యకేంద్ర పరిధిలోని 82వ సచివాలయంలో గర్భవతులకు, బాలింతలకు వ్యాధి నిరోధక టీకాలపై డెమో శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుంచి ఐదు సంవత్సరాల చిన్నారులకు టీకాలు వేయడం వల్ల పలు రకాల ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందన్నారు. మిజిల్స్ రుబెల్ల ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే 9 నుండి 12 నెలల వయసులో చిన్నారులకు మొదటి డోస్ 1-16 నుంచి 24 నెలల వయసులో ఉన్నవారికి రెండో డోస్-2 తప్పనిసరిగా ఇవ్వాలని ఈవ్యాక్సిన్ వేయడం వల్ల చిన్నారుల్లో వ్యాధినిరోధక శక్తి పెరిగి భవిష్యత్తులో వారికి తట్టు రాకుండా ఉంటుందని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం 5, 10, 16 సంవత్సరాల వయస్సు వారిగా ఇచ్చిన అన్నిరకాల వ్యాక్సినేషన్లు నమోదు చేయాలన్నారు. గర్భిణిలకు రెండు టిడి డోసు వ్యాక్సిన్‌తో పాటు ఐరన్ మాత్రలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్యవిద్యా బోధకురాలు పద్మావతి, సచివాలయ ఆరోగ్యకార్యకర్త స్వర్ణలత, ఆశా కార్యకర్తలు సునీత, రాఘవేంద్ర, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## నాటుసారా విక్రేత అరెస్ట్ : సీఐ రామాంజనేయులు

**నందికొట్కూరుటౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త :** పట్టణంలోని నీలిషికారీ కాలనీలో బుధవారం నాటుసారా విక్రయిస్తున్న సికారి ఇశ్రామ్‌ను అరెస్టు చేసినట్లు అబ్కారీ సీఐ రామాంజనేయులు తెలిపారు. కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని నీలిషికారీ కాలనీలో దాడులు చేయడంతో నాటుసారా విక్రయిస్తున్న ఇశ్రామ్‌ను అరెస్టు చేసి కేసునమోదు చేశామన్నారు. అతని నుంచి 15లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ జఫ్రుల్లా, హెడ్ కానిస్టేబుళ్లు పద్మనాభం, శంకర్‌నాయక్, కానిస్టేబుళ్లు సుధీర్, శివన్న, మధుప్రసాద్, శ్వేతరాణి పాల్గొన్నారన్నారు.



## గ్రంధాలయాలు విద్యా బండాగారాలు

**చాగలమర్రి, నవంబర్ 20, ప్రభాతవార్త:** గ్రంధాలయాలు విద్యా బండాగారాలు అని హెచ్ఎం శేషాద్రి అన్నారు. బుధవారం 50వ జాతీయ గ్రంధాలయ ముగింపు వారోత్సవాలను పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన గ్రంధాలయాల విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం చిత్రలేఖనం, నృత్యం, వకృత్వ వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ అధికారి రామచంద్రుడు, లాలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలల పనివేళల పెంపు ఆలోచన విరమించాలి

**చాగలమర్రి, నవంబర్ 20. ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పనివేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచాలని విద్యాశాఖాధికారులు చేసిన ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ఎస్టీయు అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్ డిమాండ్ చేశారు. స్థానిక మండల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో మండల విద్యాశాఖాధికారి నయంతుల్లా పెద్ద బోధనం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కాత్యాయిని, ఎస్టీయు, పిఆర్టీయు ఉపాధ్యాయులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా ఎస్టీయు, పిఆర్టీయు, యూటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖాధికారులు ఏవరి ప్రయోజనాలను ఆశించి పాఠశాలల పని సమయాలు పెంచుతూ ప్రతిపాదనలు చేస్తున్నారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లోని పాఠశాలల పని సమయాలను గమనిస్తే ఏ రాష్ట్రంలో కూడ ఈవిధానం అమలులో లేదన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు 5 గంటల నుండి 15 కిలోమీటర్లు ప్రతిరోజు ప్రయాణించి పాఠశాలకు వస్తున్నారని సరైన ప్రయాణ సౌకర్యాలు లేవని ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది బాలికలే ఉన్నారన్నారు. ఈవిధానం వల్ల వారికి భద్రత సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే ఉన్న సమస్యలు పరిష్కారం కాక అధికారులు కొత్త సమస్యలు సృష్టిస్తే గందరగోళ పరిస్థితి కల్పిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు పాఠశాలల మీద ప్రయోగాలుచేయకుండా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోని పనిగంటల ప్రతిపాదనలు విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్దం కావాల్సి వస్తోందన్నారు. ఇలాంటి విధానాల వల్ల గత ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు కృష్ణ శాస్త్రీ, హరినాథ్‌రెడ్డి, సురేష్ అప్ప, భాస్కర్‌రెడ్డి, వై శ్రీనివాసులు, ఓబులపతి , బాలస్వామి, ఇజాజుద్దీన్, సుబ్బారెడ్డి, రూతమ్మ, ఆశాజ్యోతి, చంద్రకళ, శోభారాణి, ప్రవీణా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన అందరికి సంక్షేమఫలాలు

**క్రిష్ణగిరి, నవంబర్20, ప్రభాతవార్త**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమఫలాలు అందుచున్నాయని మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిదిలోని ఆలంకొండ గ్రామంలో మండల కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడుతో కలిసి ఏ.పికి జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ పార్టి చేసి న అభివృద్ధి వివరించారు. పార్టిలతో సంబంధం లేకుండా అందరికి సంక్షేమఫలాలు అందిస్తు న్నామన్నారు, గ్రామసచివాలయ సిబ్బంది,వాలంటీర్ల ద్వార ప్రభుత్వ పథకాలను అందిస్తున్నా మన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అవినీతి రహిత పాలన అందిస్తున్నామన్నారు. మేము చేసిన అభివృద్దిని ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేస్తున్నామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని కోరారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీ పార్టి ఆదరించి జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంభాలపాడు బ్రహ్మానందరెడ్డి, కటారుకొండ మాదవరావు, ఆలంకొండ సుదర్శన ఆచారి, కుమార్, బొంతిరాళ్ల నవీనపాటి, పెద్దొడ్డి సురేంద్ర వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాముకాటుతో వ్యక్తి మృతి

**క్రిష్ణగిరి, నవంబర్20, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామానికి చెందిన ఉలవ లక్ష్మన్న(65) సోమవారం పాము కాటుతో మృతి చెందినాడు. కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం ఒంటి గంట సమయాన వరిముడికి నీరు కడుచుండగా పాము కాటు వేసింది, చికిత్స నిమిత్తం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందినాడు. ఈయన బార్య అనుసూయమ్మ, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

**కోసిగి, నవంబరు 20, ప్రభాతవార్త**

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కోసిగిలో ఘనంగా నిర్వహించారు..గ్రంథాలయ కోసిగి శాఖ అధికారి దుల్లయ్య అధ్యక్షతన గత వారం రోజులుగా నిర్వహించిన ఈ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిసాయి..ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు..అంతకు ముందు మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలను గురించి విద్యార్థులకు వివరించి వ్యకృత్వ పోటీలను నిర్వహించారు..ఇక వచ్చిన వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి క్రమం తప్పకుండా వెళ్లి పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించారు.. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు శ్రీదేవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

## విధ్యార్ధులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**– మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్**

**రచ్చుమర్రి(మంత్రాలయం), నవంబర్ 20, ప్రభాతవార్త:** ప్రస్తుతం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు,సమాజానికి మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న ఏపి మోడల్‌స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజంలో జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బ్యాడ్,గుడ్‌టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. బైక్‌పై వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిని స్పల్ ప్రసాద్ పోలీస్ సిబ్బంది అంజి,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్యార్థుల సందర్శన

**నందికొట్కూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులు పారిశ్రామిక సంధర్శనలో భాగంగా పట్టణంలోని ప్రముఖ టైలరింగ్ షాపులు, బోటింగ్ సెంటర్లు, కుట్టు మిషన్లు, కంప్యూటర్ కుట్టు మిషన్లను ఒకేషనల్ కోర్సు ఉపాధ్యాయురాలు ఉమారాణి ఆధ్వర్యంలో సంధర్శించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సెంటర్లలో మిషన్ల పనితీరు, వర్కర్ల నుండి పని నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయురాలు మాట్లాడుతు విద్యార్థులు తమ భవిషత్‌లో స్వయం ఉపాధి పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని, ఎవరిపై ఆధార పడకుండా స్వయంగా ఉపాధి పొంద వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రమూర్తి,ఉపాధ్యాయులు బీషన్న, రఫిఅహ్మద్, ఆనందరావు, ఫిజికల్ డైరెక్టర్ స్వామిదాస్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు...

**– ప్రతిఒక్కరూ గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి**
**– ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు**

**గడివేముల, నవంబర్20, ప్రభాతవార్త;** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, ప్రతిఒక్కరూ గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈఓపీఆర్‌డీ మహిధరరెడ్డి, ఏఓ హేమసుందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గడివేముల శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఈఓపీఆర్‌డీ మహిధరరెడ్డి, ఏఓ హేమసుందర్‌రెడ్డి హాజరయ్యారు. సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్మంలో పాల్గొన్న ఈవోపీఆర్‌డీ మాట్లాడుతూ మన ఊరు గ్రంథాలయంలో ప్రతిరోజు గ్రంథాలయానికి ఒక గంట కేటాయించి పుస్తక పఠనం అలవాటు చేసుకుని ఇక్కడ మీకు నచ్చిన పుస్తకాలు తీసుకుని చదువుకోవచ్చన్నారు. చదువుతోనే విజ్ఞానం అలవడుతుందన్నారు. చిన్న వయస్సులో గ్రంథాలయానికి వచ్చే అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏఓ హేమసుందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో పూజ గది ఎలా ఉంటుందో అలాగే లైబ్రరీ ఉండడం కూడా ముఖ్యం అని చెప్పారు. ప్రతిఒక్కరూ గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తక పఠనం తప్పనిసరిగా చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వారి చేతులమీదుగా వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేసిన గ్రామపెద్దలు, అధికారులు, విద్యార్థులు, పాఠకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి విళక్కి పూజ, గ్రామోత్సవం

**కోవెలకుంట్ల, నవంబరు 20, ప్రభాతవార్త**

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయములో అయ్యప్పమాలాదరన చేసిన స్వాములు విళక్కి పూజ ఘనంగా నిర వ్వహించారు. బుదవారము ఉదయం పూజ అనంతరము స్వాముల కుందునదికి వెళ్లి 300 బిందెలతో నీటితీసుకుని వచ్చారు అనంతరము స్వామికి అబిషేకము చేశారు. దాదాపు 300మంది కుందూ నది నీటిని తీసుకుని వచ్చి విళక్కి పూజ చేశారు అనంతరము సాయంత్రము 3గంటల నుండి గ్రామోత్సవము నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవాలయం నుండి పట్టణ పురవీదుల గుండా గ్రామోత్సవము చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మురళీకృష్ణ, గడ్డంనాగేశ్వరరెడ్డి, తోట నాగేశ్వరరెడ్డి స్వామి, ఇంకా 300మంది స్వాములు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**– గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి – ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు**

**ఆదోనిలీగల్, నవంబర్20, ప్రభాతవార్త;** గ్రంథాలయాల సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు పిలుపునిచ్చారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు బుధవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఆయా అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు, శ్రీ చైతన్య ఇంగ్లిష్ మీడియం ప్రిన్సిపల్ హరికృష్ణ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అలాగే గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందన్నారు. విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు, విద్యార్థులకు బహుమతులు

**కోవెలకుంట్ల, నవంబరు 20, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14 నుండి ప్రారంబమైన గ్రంథాలయ వారోత్సవాలు బుదవారముతో ముగిశాయి, ఇందులో పలు కార్యక్రమాలు చేపట్టారు. కోవెలకుంట్ల, సంజాలయ గ్రందాలయాల్లో అదికారి బాలతిమ్మారెడ్డి నేతృత్వంలో వివిద కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజున కోవెలకుంట్ల, సంజామల్లో విద్యార్థులకు బహుమతులను అందించారు.

## పట్టణంలో బిజెపి కార్యవర్గ సమావేశం విజయవంతం

**సభ్యత్వ నమోదులో ఆలసత్వం వహించవదండి**
**బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆదేశాలతో సమావేశం**

**ఆత్మకూరు, నవంబర్20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదులో నాయకులు, కార్యకర్తలు ఆలసత్వం వహించరాదని జాతీయ బిజెపి కౌన్సిల్ మెంబరు మల్లెల కృష్ణారెడ్డి, ఆత్మకూరు పట్టణ సాంబశివగౌడ్, గోపాల్ అధ్యక్షతనంలో మండల బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. బుదవారం పట్టణంలోని జగద్గురు మఠంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దేశ ప్రధాని నరేంద్ర మోది రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు కోఆర్డినేటర్ అభిరుచి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టానాత్మకంగా నిర్వహిస్తున్నారని అన్నారు. బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అన్ని విదాలుగా దేశ అభివృద్ధి పాటుపడుతుందని అన్నారు. నరేంద్రమోది సంక్షేమ యోజన పథకం ఎన్నో పథకాలు అమలు చేసి నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచాయని అన్నారు. ప్రస్తుతం సభ్యత్వ నమోదు కార్యక్రమంను వేగవంతంచేసే విదంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని వివరించారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు రమణ, ప్రముఖ న్యాయవాది సుదర్శన్‌శర్మ, విశ్వనాద్, నూర్, వాసుదేవారెడ్డి, విశ్వరూపాచారి, మౌళాలి, తదితరులు పాల్గొన్నారు.

## మిరపసాగులో రైతులు తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించుకోండి

**మిరప పంట సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు**

**ఆత్మకూరు, నవంబర్20, ప్రభాతవార్త:** మిరపసాగులో రైతులు తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించుకునే విదంగా ముందుకు రావాలని ఆత్మకూరు ఉద్యావనశాఖ అధికారిణి చందన, వ్యవసాయ శాఖ మండల అధికారి విష్ణువర్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుదవారం మండల పరిధిలోని పెద్దఅనంతాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సాగు చేసిన రైతుల మిరప పంట పొలాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మిరపసాగులో నల్లతామర పురుగులను నివారించే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పంట సాగులో రైతులు మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని అన్నారు. జోన్న, మొక్కజోన్న పంటలు వేసుకోని కలుపు మొక్కలు పురుగులకు ఆవాసాలుగా ఉంటాయని వివరించారు. వ్యవసాయశాఖ అధికారులు సూచించిన మందులను, ఎరువులను పిచికారి చేసి వాడాలని అన్నారు. ఏవైన రైతుల సమస్యలు ఉంటే వెంటనే వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి తీసుకరావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అరుణ, విలేజ్ హర్టికల్చర్ అసిస్టెంట్ జీవన్, బాష, వెటర్నరి అసిస్టెంట్ విజయలక్ష్మి, గ్రామీణ రైతులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి

**– సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ**

**ఆదోనిలీగల్, నవంబర్20, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఆరేకల్ ఎంజేపీఏపీబీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో మండల న్యాయసేవాధికారి సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుల్లో న్యాయమూర్తి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ అమ్మాయిలు సెల్ఫ్ డిఫెన్స్ కలిగి ఉండాలన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని రూరలఎస్ఐ రామాంజనేయులు, న్యాయవాదులు లోకేష్‌కుమార్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుప్రియ తదితరులు పాల్గొన్నారు,

## గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం..!

**:– రిటైర్డ్ డిపిఓ శ్రీనివాసులు, రిటైర్డ్ డీఎస్పీ రంగముని**
**ఆలూరు, నవంబరు 20, ప్రభాతవార్త**

గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని రిటైర్డ్ డిపిఓ శ్రీనివాసులు, రిటైర్డ్ డీఎస్పీ రంగమునిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామ గ్రంథాలయ కార్యాలయంలో గ్రంథాలయ అధికారి కె విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ వారోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ డిపిఓ శ్రీనివాసులు, రిటైర్డ్ డీఎస్పీ రంగమునిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా సమాజానికి జరుగుతున్న మేలు మరియు వాటి ఉపయోగాలను గూరించి వివరించారు. అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్బంగా ఏర్పాటుచేసిన క్విజ్ పరీక్షల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలలో ఎన్నో ప్రశంసలు పొందిన రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభం

**తుగ్గలి, నవంబరు 20, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో రూ.9లక్షలతో చేపట్టనున్న సిసిరోడ్డు నిర్మాణ పనులను టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు ప్రారంభించారు. దీంతో వారు సిసిరోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో పల్లెల్లో మట్టి రోడ్లు రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. దీంతో సిసిరోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమన్,హోసూరు కృష్ణారెడ్డి,రామాంజనేయులు,పెద్ద తిమ్మప్పలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**విద్యార్థులు గ్రంథాలయంవెళ్లి విజ్ఞానం పెంపొందించుకోవాలి – జెడ్పీటిసి పుల్యాల దివ్య**
**పగిడ్యాల, నవంబరు 20, ప్రభాతవార్త**

విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయమువెళ్లి విజ్ఞానం పెంపొందించుకోవాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. గ్రంథాలయం అధికారిణి కె.మద్దమ్మ అధ్యక్షతన గ్రంథాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయమునకు వెళ్లడానికి అలవాటు నేర్చుకోవాలనీ, గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో వున్నాయనీ వాటిని చదివి విజ్ఞానం సముపార్జించుకోవాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని విద్యార్థులు, నిరుద్యోగ యువతి యువకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ గ్రంథాలయం విజ్ఞానానికి నిలయమనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. పంచాయతీ కార్యదర్శి కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, వేల్ఫేర్ అసిస్టెంటు గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం గ్రంథాలయానికి రావడం అలవాటు నేర్చుకోవాలన్నారు. లైబ్రెరి సెస్సు కూడా త్వరగా కలెక్షన్ చేస్తామనీ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ ఆధ్వర్యంలో జెడ్పీపాఠశాల విద్యార్థులకు సీనియర్ విభాగంవారికి " గ్రంథాలయముల ప్రాముఖ్యత " అనే అశంపై, జూనియర్ విభాగం విద్యార్థులకు " బాలల దినోత్సవం నవంబరు 14 " అశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగంలో 1వ స్థానంలో బి.కౌశల్య (10వతరగతి)2వ స్థానంలో ఎ.నిఖిల్ (10వతరగతి) 3వ స్థానంలో యశ్వంత్‌కుమార్ (9వతరగతి) 4వ స్థానంలో పి.సిద్ధార్థ (8వ తరగతి) నిలిచారు. జూనియర్ విభాగంలో నిర్వహించిన వ్యాసరచనపోటీలలో 1వ స్థానంలో ఎస్.మహిద (7వ తరగతి) 2వ స్థానంలో జి.జోష్ణ (6వతరగతి) 3వ స్థానంలో బుశ్రా, 4వ స్థానంలో మాధురి (7వతరగతి) నిలిచారు. వీరికి ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, జెడ్పీటిసి పుల్యాల దివ్య చేతలమీదుగా బహుమతులను గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అందజేశారు. అదేవిధంగా సీనియర్ విభాగంలో 10మంది విద్యార్థులకు జూనియర్ విభాగంలో 10మంది విద్యార్థులకు ప్రోత్సాక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, వేల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, బీఈడి కళాశాల లెక్చరర్ ఎం.సురేష నాయుడు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణి

**చాగలమర్రి, నవంబర్ 20, ప్రభాతవార్త:** మండలంలోని నగళ్ళపాడు గ్రామ సమీపంలో ఉన్న క్రైస్తవ అనాధాశ్రమంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రంబిడి అధినేత ముల్లా షబ్బిర్ అహమ్మద్ ఆధ్వర్యంలో అనాధలకు బుధవారం దుప్పట్లు పంపిణి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ నాయకుడు రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బాబులాల్ జన్మదినం సందర్భంగా ముల్లా షబ్బిర్ అహమ్మద్, ముల్లా ఖాదర్‌బాష, వైసీపీ మండల యువజన విభాగం పెయింటర్ షరీఫ్ ఆధ్వర్యంలో సుమారు 30 వృద్దులకు దుప్పట్లు పంపిణి చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. షేక్‌బాబులాల్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ మరిన్ని ఉన్నత పదువులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు షబ్బిర్, ఖాదర్‌బాష, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, ఇస్మాయిల్, సిద్ధిఖ్, బావుద్దిన్, కరిముల్లా, బషీర్, జిలాన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్‌శాఖ అనుమతులు లేకపోతే వాహనాలు సీజ్‌చేస్తాం

**:–మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి**

మంత్రాలయం, నవంబర్ 20, ప్రభాతవార్త: మైనింగ్‌శాఖ అనుమతులు లేకుండా వాహనాలతో గరుసు, ఇసుకను అ క్రమంగా రవాణా చేస్తే వాహనాలుసీజ్‌చేస్తామని మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు. బుధవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో సూగూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్లు, జెసిబిల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూగూరు గ్రామానికి చెందిన కచ్చు వీరనాగప్ప, రజాక్, రాజశేఖర్ అనేవ్యక్తులు ఎక్కువగా గ్రామంలో ఉన్న వ ంకలోనుండి ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి గురుసు అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. గ్రామసేవకుల ద్వారా గరుసు అక్రమంగా రవాణా చేయకూడదని సమాచారం అందిస్తే గ్రామ సేవకులను కూడా బెదిరిస్తున్నట్లు తెలిసిందన్నారు. రాత్రి సమయంలో గ్రామ ప్రజలకు ప్రశాంతకరమైన నిద్రలేకుండా నిత్యం ట్రాక్టర్ల శబ్దాలతో తీవ్ర ఇబ్బందుకలు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇప్పటినుండి మైనింగ్‌శాఖ అధికారుల అనుమతితోనే గురుసును రవాణా చేయాలన్నారు. లేనిపక్షంలో వాహనాలను సీజ్‌చేసి ప్రభుత్వానికి అప్పగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదాము, విఆర్ఓ శ్వేత, గ్రామ సేవకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు నగర పాలక సంస్థ**

**నోటిఫికేషన్**

**ఆర్.సి.నెంబర్.15/2024/ఎఫ్4/ఎఫ్2.** **తేదీ: 20.11.2024**

స్వచ్ఛ భారత్ 2.0 లో లక్ష్యంగా కర్నూలు నగరపాలక సంస్థ, స్వచ్ఛ సర్వేక్షన్, 2024 పోటీలలో మెరుగైన సాధన కోసం కర్నూలు నగరాన్ని ఓ.డి.ఎఫ్++గా తీర్చిదిద్దుటకు మరియు చెత్త రహిత నగరాలలో 3 స్టార్ రేటింగ్ ఆఫ్ గార్బేజ్ ఫ్రీ సిటీగా ఉంచుటకు క్రింది చర్యలు చేపట్టడమైనది.

1. నగరాన్ని పూర్తిస్థాయిలో బహిరంగ మల మూత్ర విసర్జన రహిత నగరంగా ఉంచుట.
2. నగర ప్రజలు పూర్తిస్థాయిలో తడి, పొడి చెత్తలను నివాసాల వద్దనే విభజించి అందజేయుట.
3. సింగిల్ యూజ్ ప్లాస్టిక్/ ఫ్లెక్సీస్ వాడకాన్ని పూర్తిగా నిషేదించుట.
4. PEMSRA Act 2013, ప్రకారం కార్పొరేషన్ పరిధిలో మాన్యువల్ స్కావెంజర్ (Manual Scavenger) ని పూర్తిగా నిర్మూలించడమైనది మరియు గత కొన్ని సంవత్సరాల నుండి ఎటువంటి మాన్యువల్ స్కావెంజర్ (Manual Scavenger) సంఘటన జరగలేదని తెలియజేయుట.

పై తెలిపిన అంశములపై ఏవైనా అభ్యంతరములు ఉన్నచో 7 దినముల లోపల ఈ కార్యాలయమునకు తెలియజేయవలసిందిగా ప్రజలకు తెలియజేడమైనది.

సం/- కమిషనరు, కర్నూలు నగరపాలక సంస్థ, కర్నూలు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదు..

**– బస్టాండ్ పరిసరాలను పరిశీలించిన సిఐ, ఎస్ఐలు..**

**కోసిగి, నవంబరు 20, ప్రభాతవార్త**



నిత్యం ప్రజలు సంచారం చేస్తున్న బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుళ్లు మద్యంను సేవించరాదని, మద్యం సేవించి జన సంచారానికి అంతరాయం కలిగించితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ మంజునాథ్ హెచ్చరించారు..బుధవారం కోసిగి బస్టాండ్ పరిసరాలను ఎస్ఐ చంద్రమోహన్‌తో కలసి సిఐ మంజునాథ్ పరిశీలించారు.. అదే ప్రాంతంలో మద్యం సేవించి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులను, ఇతర వస్తువులనుఆయన పరిశీలించి అక్కడే ఉన్న యువకులకు, జనాలను ఉద్దేశించి మాట్లాడారు..ప్రభుత్వం అనుమతించిన మద్యం దుకాణం నుండి మద్యంనుతెచ్చుకున్న మద్యం ప్రియుళ్లు వాటిని తీసుకుని వెళ్లి ఇంటో ్లనే సేవించాలన్నారు.. బహిరంగ ప్రదేశాల్లో కూర్చొని మద్యం సేవించి ఆ ప్రాంతంలోహల్‌చల్ చేయడం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు..ఇలాంటి వారిపై పోలీసు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.. ఇకబస్టాండ్ ఆవరణంలో అస్థవ్యస్థంగా నిలిపిన ఆటోల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.. ఆటోలను వరస క్రమంలో పెట్టుకోవాలని, బస్టాండ్‌కువచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఆటోలను ఉంచాలన్నారు..ప్రయాణికులు వెళ్లే రూట్ల్లకు సంబందించిన బస్సులు ఉన్నప్పుడుఅదే రూట్‌కు ఆటో యజమానులు ప్రయాణికులను ఎక్కించుకోరాదని, అంతేకాక ప్రయాణం చేసే విషయంలో అధికంగా వ్యక్తులను ఆటోలలోఎక్కించుకోరాదనా ్నరు.. ఈ నిబంధనలను ఉల్లంఘించితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు..బస్టాండ్ పరిసరాల ప్రాంతాలో ్ల ఉంటున్నహోటల్‌లలో కూడా మద్యం సేవించేందుకు అనుమతి ఇవ ్వరాదని, అలా చేస్తే హోటల్స్‌పై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు.. అనంతరం పోలీసు సిబ్బందితో కలసి పలుచోట్ల్ల తనిఖీలను చేపట్టారు..

# గ్రూప్ డిస్కర్షన్ ఎంతో విజ్ఞానం.. అనుబూతినిచ్చింది

**నంద్యాల, నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి**

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అద ్యక్షులు హెచ్ ఇ, ఫిలెమోన్ యాంగ్ ప్రపంచ దేశాల ప్రతినిదులతో గ్రూప్ డిస్కర్షన్ ఎంతో అనుబూతినిచ్చిందని యంపి బైరెడ్డి శబరి అన్నారు.మన దేశము తరుపున నంద్యాలపార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి ప్రపంచ దేశాలన్ని కలిసి ఐక్యరాజ్య సమితికి ఎంపికై అక్కడ జరిగిన గ్రూప్ డిస్కర్షలో పాల్గొన్నారు. ఈసందర్బము అమెరికా దేశంలోని న్యూయార్కు నుంచి పోన్‌లో ఇక్కడి పాత్రికేయులతో అమె మాట్లాడుతూ గ్రూప్ డిస్కర్షన్ తను ఎంతో విజ్ఞానం అనుభూతిని ఇచ్చిందని నా జీవితము కెరిర్‌కు ఈ గ్రూప్ సంభాషణ చాలా ఉపయోగపతుందని అమె చెప్పారు. అగ్రరాజ్యాం అమెరికా దేశం న్యూయార్కు నగరంలో ఈనెల 18వ తేది నుంచి 22వరకు 79వ యునేఐటెడ్ నేషన్ జనరల్ అసెంబ్లీ (యుయన్‌జిఎ) సమావేశాలు జరుగుతున్నాయని ఈ



ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందకు నాకు అవకాశము రావడము అదృష్టంగా బావిస్తున్నానని యంపి చెప్పారు.

# ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి

**– ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం**
**– ఏపీ సీఐడీ అదనపు డీజీపీ డా.రవిశంకర్ అయ్యనార్**




**గడివేముల, నవంబర్20, ప్రభాతవార్త;**

ప్రతిఒక్కరూ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఏపీ సీఐడీ అదనపు డీజీపీ డా.రవిశంకర్ అయ్యనార్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం గడివేములలోని ఏపీ మోడలల్‌స్కూల్‌లో కర్నూలు సీఐడీ రీజినల్ ఆఫీస్ ఆర్వో, డీయస్పీ, శ్రీ వాయుద్‌బాషా, నంద్యాల డీయస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ చట్టాలు, ఫోక్సో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు హాజరై ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రసంగించారు. ఏదైనా అనుకునే సంఘటన జరిగినప్పుడు చట్ట ప్రకారం ఎలా రక్షణ పొందాలనే విషయాలపై విద్యార్థులకు, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారిణి చింతామణి, సీఐడీ డీయస్పీ వాహిద్‌బాషా, నంద్యాల డీయస్పీ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ వాసుదేవగుప్త, తహసీల్దార్ వెంకటరమణ, సీఐడీ ఇన్‌స్పెక్టర్ శ్రీధర , పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, ప్రజలు, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోరుకల్లు నుండి డోన్ వాటర్ గ్రిడ్ పనులు వేగవంతం చేయండి



**నంద్యాల, నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి**

డోన్ పట్టణ ప్రజల తాగు నీటి అవసరాల కోసం నిర్మాణము చేపట్టిన వాటర్ గ్రిడ్ పనులను వేగవంతము చేయాలని కలెక్టరు రాజకుమారి సంబందిత అదికారులకు అదేశాలు జారీ చేశారు బుదవారము పాణ్యము మండలంలోని గోరుకల్లు నుండి డోన్ మినరల్ వాటరు కొరకు నిర్మాణము చేపట్టిన పైపులైను అలాగేబేతంచెర్ల మండలంలోనరి బుగ్గానిపల్లె వద్ద ఈ పనులను కలెక్టరు పసరిశీలించారు. అక్కడ అదికారులు అమెకు పోటో ఎగ్జిబిషన్ ద్వారా పనులు పురోగతిని చూపించారు. అలాగే అక్కడ వాటర ఉను కలెక్టరు శాంపిల్స్‌ను కూడా అదికారుల చూపించారు. వాటిని పనులను కలెక్టరు పరిశీలించారు. గోరుకల్లు నుండి బేతంచెర్ల మీదుగా బుగ్గానిపల్లె వద్ద ఏర్పాటు చేస్తున్న వాటర్ గ్రిడ్ పనులు మంద కొడిగా సాగుతున్నాయని వాటిని మరింత వేగవంతము చేయాలని కలెక్లరు చెప్పారు. గోరుకల్లు నుండి రూ 538 కోట్లతో చేట్టిన ఈ బారీ పైపుల లైను నిర్మాణ పనులు చేపట్టారని చెప్పారు. అయితే 5సంవత్సరాలు అవుతున్న కూడా అ పనులు ఇంకా పూర్తి కాక పోవడము ఏమిటిని అమె ప్రశ్నించారు. డోన్ ప్రజలకు మిరనల్ వాటరుఅందించే ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు.

# రహదారులపై ఎత్తిపోతల నీరు

**– ఇబ్బందుల్లో వాహనదారులు**



**కొత్తపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్తః**

కొక్కెరంచ నుంచి ఆత్మకూరు వెళే ్ల దారిలో కొత్తమాడుగుల సమీపంలోని బీటీ రహదారిపై లింగాల ఎత్తిపోతల సాగునీరు పారుతుంది. బీటీ రహదారి దెబ్బతిని చిన్నపాటి గుంతలుగా ఏర్పడ్డాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు చెబుతున్నారు. కాలువలు సక్రమంగా లేక నీరు రహదారిపై పారుతోందని రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై నీరు పారకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతునాన్రు.

# జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

**ఆదోని,నవంబరు 20,ప్రభాతవార్త**



ఆదోని మండలం,పట్టణంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో జోరుగా కొనసాగుతోంది. టిడిపి మాజీ ఇంచార్ ్జ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశానుసారం పట్టణంలోని 17వ వార్డు బండి మెట్ట, మండలంలోని పెద్ద తుంబళం గ్రామంలో టిడిపి నమోదు కార్యక్రమం చేపట్టారు. 17వ వార్డు బండిమెట్టలో యువరాజు,రాఘవరెడ్డి,భరత్,భాస్కర్‌ల ఆద్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు తీసుకున్న వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌలుట్ల,రాముడు,ఈరన్నతో పాటు పలువురు పాల్గొన్నారు.

# యాస్పిరేషనల్ బ్లాక్స్ పురోగతిపై లక్ష్యాలు సాధించాలి కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, నవంబర్ 20, ప్రభాతవార్త :**

యాస్పిరేషనల్ బ్లాక్స్ (హోళగుంద, మద్దికెర, చిప్పగిరి) మండలాల్లో నిర్దేశించిన 40 సూచికలకు సంబంధించిన లక్ష్యాలను డిసెంబర్ లోపు సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో యాస్పిరేషనల్ బ్లాక్స్ పురోగతి పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, వైద్య,ఆరోగ్య శాఖలు నిర్దేశించిన 40 సూచికల్లో వంద శాతం ప్రగతిని సాధించాయని కలెక్టర్ పేర్కొన్నారు..ఐసిడిఎస్ కి సంబంధించి తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం ఉన్న 5 ఏళ్ల లోపు పిల్లలకు ఏ ఎన్ ఎం, అంగన్వాడి టీచర్లు లేదా ఆయాలు పిల్లల ఇంటికి వెళ్లి ఎలాంటి న్యూట్రిషన్ ఆహారం ఇచ్చారు, బాలామృతం ఇచ్చారు



తదితర వివరాలను యాప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. యాస్పిరేషనల్ బ్లాక్స్ మండలాల్లో హౌసింగ్ కి సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, లబ్దిదారులు ఇళ్ళు నిర్మించుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫైబర్ నెట్ కి సంబంధించి ఈ మూడు మండలాల్లో 100 ఫైబర్ నెట్ కనెక్షన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫైబర్ నెట్ అధికారులను ఆదేశించారు. యాస్పిరేషనల్ బ్లాక్స్ ప్రగతి ని పర్యవేక్షించేందుకు యాప్ ను రూపొందిస్తున్నామని, ఈ యాప్ ను డిసెంబర్ ఒకటవ తేదీ నాటికి అందుబాటు లోకి వస్తుందన్నారు.. నిర్దేశించిన 40 సూచికల ప్రగతిని ఈ యాప్లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై ఫీల్డ్ స్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ కి సూచించారు.. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఒ హిమ ప్రభాకర్ రాజు, ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి, హౌసింగ్ పిడి చిరంజీవి, యాస్పిరేషనల్ బ్లాక్స్ మండలాల అధికారులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**– డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ**



**జూపాడుబంగ్లా,నవంబర్ 20,ప్రభాతవార్త**

వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ సూచించారు. బుధవారం పారుమంచాల ప్రాంఢమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను తనిఖీ చేసి, హాజరు నమోదును పరిశీలించారు. ఆస్పత్రికి వస్తున రోగులకు అందిస్తున్న చికిత్సలపై ఆరా తీశారు. వైద్యాధికారులతోపాటు, ఆరోగ్యసిబ్బంది హెడ్‌క్వాటర్‌లో ఉండాలని, అలా లేకపోతే హెచ్‌ఆర్ఎ కట్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రాంఢమిక ఆరోగ్య కేంద్రంలో వైదాధికారి యశ్విని, సిబ్బంది పనితీరు పై సంత ృప్తి వ్యక్తం చేశారు. ప్రాంఢమి ఆరోగ్యకేంద్రంలో డిడిఓగా విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి మౌనిక ప్రసూతి సెలవులో వెళ్లినప్పటికి సిబ్బంది జీతాలపై ఆమెతో సంతకాలు చేయించి జీతాలు డ్రా చేస్తుండడంతో యుడీసి గిరిధర్‌పై డిఎంహెచ్ఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా సెప్టంబర్ నెలలో డిడిఓ బాద్యతలను వైద్యాధికారి యశ్వనికి అప్పగించమని ఉత్తర్వులు జారీచేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్ మౌనిక, యుడిసీ గిరిధర్‌లపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లడుతూ అసంక్రమణ వ్యాధులు, సంక్రమించే వ్యాధులనను గురించి ఇంటింటికి తిరిగి నిశితంగా సర్వే చేయాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధి, బిపి, మధుమేహం, ఇతర దీర్ఘ కాలిక వ్యాధులపై ఇంటింటి సర్వే చేయడం జరుగుతుందన్నారు. గతంలో నిర్వహించిన ఎన్‌సిడిసిడి సర్వే కంటే మెరుగ్గా ఎన్‌సిడిసిడి 3.0 సర్వేలో ప్రజల వ్యక్తిగత ఆహారపు అలవాట్లు,జీవనశైలి మరియు రొమ్ము, నోటి గర్భాశం ముఖద్వారం క్యాన్సర్ స్క్రీనింగ్ జోడించడం జరిగిందన్నారు. సర్వేలో భాగంగా ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు టీంగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులందరికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ లక్షణాలు గుర్తించిన వారిని వైద్యాదికారికి రెఫర్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారి యశశ్విని, ఆయుర్వేద వైద్యులు గజ సింహరాజు, పిహెచ్ఎన్ భ్రమరాంబ,ఫార్మసిస్టు పార్వతి, స్టాఫ్‌నర్సులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా బంగారమ్మదేవి ఆలయ వస్తువులు విక్రయం

**– 1.5కెజి వెండి,1.5తులం బంగారు వస్తువులు అమ్మిన ఘనులు**
**– మొత్తం సుమారు రూ.3 లక్షలు విలువ**
**– విక్రయించిన వారిని గుర్తించిన గ్రామస్తులు**



**రచ్చుమర్రి(మంత్రాలయం),నవంబర్ 20,ప్రభాతవార్త:**



మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న భక్తుల ఇలవేల్పు బంగారమ్మవ్వదేవి ఆలయం విలువైన వస్తువులు విక్రయించిన సంఘటన జరిగింది.ఈ చోరీ ఆలయ పూజారితో కలిసి కొంతమంది ఈ సంఘటకు పాల్పడి ఎమ్మిగనూరులో ఉన్న ఓ బంగారం దుకాణంలో విక్రయించారు. ఈ సంఘటన సోమవారంరాత్రి చోటు చేసుకోగా మంళవారం బయటకు వచ్చింది.ఎట్టకేలకు ఈవిషయం గ్రామస్తులకు తెలియడంతో ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.వివరాల మేరకు రచ్చుమర్రి గ్రామంలో ప్రసిద్ద దేవాలయంగా పేరుగాంచిన బంగారమ్మవ్వ దేవాలయం పూజారి అయిన ఆచారి వీరేష్(పటేల్) ఇంటిలో బంగారమ్మవ్వదేవి ఆలయానికి చెందిన బంగారు,వెండి ఆభరణాలు ఉన్నాయి.అయితే ఇందులో సుమారు 1.5కెజి వెండి,1.5తులం బంగారు వస్తువులను గుట్టుచప్పుడు కాకుండా విక్రయించి సొమ్ముచేసుకున్నారు.ఆచారి వీరేష్‌తో పాటు ప్రతిపక్షపార్టీ ముఖ్య అనుచరుడైన కోసిగి అంజినయ్యతో పాటు కమ్మరి నరసింహులు ముగ్గురు కలిసి ఎమ్మిగనూరులోని ఓ దుకాణంలో విక్రయించారు.వీటివిలువ సుమారు 3 లక్షలు ఉంటుంది.బంగారమ్మవ్వదేవి ఆలయ వస్తువులు విక్రయించారన్న సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు వీరిపై చర్యలు తీసుకోవాలని మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

# సినియర్ రాజకీయ నేత యువి రాజారెడ్డిని పరామర్శించిన కోట్ల



**కోడుమూరు,నవంబర్ 20, ప్రభాతవార్త ః**

కోడుమూరు మండలం పులకుర్తి గ్రామ సినియర్ రాజకీయ నేత యువి రాజారెడ్డిని బుధవారం డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పరామర్శించారు. రాజారెడ్డి తనయుడు యువి రామక్రిష్ణారెడ్డి మంగళవారం అనారోగ్య కారణంతో మృతి చెందాడు. కోట్ల కుటుంబానికి ఎంతో కాలం నుంచి రాజారెడ్డితో రాజకీయంగానే గాక ,బంధు వర్గం కావడంతో ఈ విషయం తెలుసుకున్న కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పులకుర్తి గ్రామం వచ్చారు. ఈ సందర్భంగా కోట్ల మృతి చెందిన శివరామక్రిష్ణ బౌతికాయానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రాజారెడ్డితో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో కోడుమూరు టీడీపీ శ్రేణులు నిడ్జూరు రాంభూపాల్‌రెడ్డి, కె.హేమాద్రిరెడ్డి,కె.యి రాంబాబు,కె.మధుసూదన్‌రెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య,గుంతకంటి వేణుగోపాల్‌రెడ్డి,కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బి.రఘునాథ్‌రెడ్డిలు ఉన్నారు. అదే విధంగా పులకుర్తి, కల్లపారి,బయన్‌దొడ్డి,మెరుగుదొడ్డి గ్రామాలల్లో యువి రాజారెడ్డికి ఎంతో పట్టువున్న విషయం తెలిసిందే. సుధీర్ఘ రాజకీయాలల్లో ధీటైన నేతగా ఎదిగిన రాజారెడ్డి కుమారుడు శివరామక్రిష్ణారెడ్డి అనారోగ్యంతోమృతి చెందాడని విషయం తెలుసుకున ్న ఆ నాలుగు గ్రామాలు శోక సంద్రంగా మారాయి. శివరామక్రిష్ణరెడ్డి మృతిని జీర్ణుంచుకోలేక పోయిన ప్రజలంతా తెల్లారగానే గ్రామానికి చెరుకొని యువనేత కడచారి చూపును చూసేందుకు భారీగా జనం తరలొచ్చారు. ఎంతో భవిష్యత్ ఉన్న యువనేత మృతి చెందడంతో ప్రజలంతా కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం జరిగిన అంతమ యాత్రలో కోడుమూరు నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి పలువురు రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలను దర్శించుకున్న రెవిన్యూ డివిజనల్ అధికారిణి



**కొత్తపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్తః**

కొత్తపల్లి మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రాలయిన సప్తనదుల సంగమేశ్వరం లోని ఉమా మహే శ్వరాలయం, కొలనుభారతిదేవి క్షేత్రాన్ని బుధవారం ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారిని నాగజ్యోతి దర్శించుకున్నారు. ముందుగా కొలనుభారతి క్షేత్రంలో ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, రామయ్యలు ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. అమ్మవారికి కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహరతి వంటి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా సప్తశివాలయాల్లో పూజలు చేసుకున్నారు. అనంతరం సంగమేశ్వరం చేరుకొని కృష్ణానదిలో కార్తీక దీపాలు వదిలారు. ఎగువన ఉమామహేశ్వరాలయంలో లలితాదేవి అమ్మవారిని శివలింగానికి కృష్ణా జలాలతో అభిషేకం, అర్చనలు, మంగళహరతి వంటి విశేష పూజలు నిర్వహించారు. మండల తహశీల్దార్ ఉమా రాణి, విఆర్వోలు పాల్గొన్నారు.

# ఈనెల 24న 50వ ఉచిత మెగా వైద్యశిబిరం

**– మెగా వైద్యశిబిరం కరపత్రాలను ఆవిష్కరించిన గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి**
**– హాజరుకానున్న మంత్రి బిసి జనార్థన్‌రెడ్డి**



**నంద్యాల, నవంబర్ 20, ప్రభాతవార్తః**

ఈనెల నవంబర్ 24న 50వ మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ పి దస్తగిరిరెడ్డి తెలిపారు. బుధవారం నంద్యాల ఎన్‌జిఓ కాలనీలోని గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అవరణలో మెగా ఉచిత వైద్యశిబిర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర ్బంగా దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ శ్రీగురురాఘవే ంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి స్మారకార్థం సంజామల మండలం మంగపల్లి గ్రామం నందు 50వ మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈశిబిరానికి ముఖ్య అతిథిగా రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కోవెలకుంట్ల, బనగానపల్లె, జమ్ములమడుగు, ఆళ్లగడ్డ, తాడిపత్రి పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు ఉచిత వైద్యశిబిరాన్ని ప్రతినెల చివరి ఆదివారంలో ఉచితంగా మందులు పంపిణి చేస్తున్నామని మరియు ఆరోజు భోజనవసతి ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చినప్రతి వ్యక్తికి బీపీ, షుగర్ ఏకో టెస్టు ద్వారా ఉచితంగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు చికిత్స అందిస్తునా ్నమని తెలిపారు. అదేవింధగా అత్యవసరం కోసం అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈనెల నవంబర్ 24న 50వ మెగా ఉచిత వైద ్యశిబిరాన్ని పేద గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని చైర్మన్ దస్తగిరిరెడ్డి తెలిపారు. ఈకార్య క్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ షెక్షావలిరెడ్డి, మౌలాలిరెడ్డిలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పోలీసులకు మంత్రి లోకేశ్ అభినందకృతజ్ఞతలు

**ఆత్మకూరు, నవంబర్ 20 ప్రభాత వార్త :**



ఆత్మకూరు మండల పరిధిలోని ముష్టపల్లి గ్రామానికి చెందిన ఖాదరమ్మ అనే వృద్ధురాలు ప్రమాదవశాత్తు బావిలో పడగా అటుగా వెళ్తున్న ఆత్మకూరు పోలీసులు ఆమెను రక్షించిన ఘటనపై రాష్ట్ర విద్యాశాఖ, ఐటి మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ( ట్విట్టర్ ) లో స్పందించారు. ఆత్మకూరు పోలీసుల సాహసోపేత ౖమైన కృషిని అభినందిస్తున్నా. ఇలాంటి ధైర్యసాహసాలు ప్రాణాలను కాపాడటమే కాకుండా మానవత్వంపై ఓ ఆశను పునరుద్ధరిస్తాయి. వెల్ డన్!ఖీ అని మంత్రి నారా లోకేశ్ పోలీసులను అభినందిస్తూ ట్వీట్ చేశారు. దీనిపై ఆత్మకూరు డిఎస్పీ రామాంజీ నాయక్ స్పందిస్తూ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఇదే స్ఫూర్తితో మరింతగా ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో కానిస్టేబుల్ మోలాలి, హోంగార్డు చక్రపాణి లను ఆదర్శంగా తీసుకొని సిబ్బంది ఆపదలో ఉన్న ప్రజలకు సేవలను అందించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆత్మకూరు పోలీసుల సేవలు ఆదర్శంగా నిలిచేలా మరింతగా కృషి చేయాలన్నారు.



# ఖాళీ జాగా కనిపిస్తే చాలు కన్నేస్తారు అంతే..!?

**: 30అడుగుల రహదారిపై కన్నేస్తున్న అక్రమార్కులు ?**

**నంద్యాల, నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా కేంద్రము అయినప్పటి నుండి అక్కడున్న స్థలాలకు ,ఇళ్ల విపరీతమైన డిమాండు పెరిగింది అలాగే అక్కడున్న అక్రమార్కులు నానలటికి పెట్రేగి పోతున్నారు. ఖాళీ జాగా కనిపిస్తే చాలు దానిపై అక్రమార్కులు కన్నేస్తారు అంతే దానిని ఏదోలాగా స్వాదీనము చేసుకోవడానాకి విశ్వప్రయత్నాలు చేస్తారు. అలాంటిదే నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగరులోని యేసుకృప ప్రార్థన మంది వద్ద 30అడుగుల రహదారి ఉందిఅక్రమణకు కాదేది అనర్హం అంటూ ఏకంగా ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడే విదముగా ఉన్న రహదారిని అక్రమార్కులు తమ స్థలముగా చెబుతూ అక్రమణకు పాల్పడేందుకు ప్రయత్నము చేస్తున్నట్లు సమాచారము.జిల్లాగా ఏర్పాటు అయిన తర్వాత నంద్యాలపట్టణంలో ఎకర్కడైన ఏ స్థలమైనా ఒక సెంటు భూమి లక్షల నుండి కోట్లు పలుకుతుంది. అయితే సాయి బాబా నగరులో ప్రాంతముల ఉన్నయేసుకృప చరి ్చ సమీపములో ప్రజలందకరికీ ఉపయోగకరముగా ఉన్న 30అడుగుల రహదారి రోడ్డును అదికార పార్టికి చెందిన అక్రమార్కులు కబ్జాచేయడానాకి తీ వ్రంగా యత్నిస్తున్నట్లు సమాచారముగతంలో మున్సుపాల్టి మెటల్ రోడ్డు వేసి ప్రజల రాక పోకలు సాగించేందుకుఇక్కడ చర్యలు చేపట్టారు.అందుకు అనుగుణంగా విద్యుత శాఖ అ రోడ్డుకు ఇరువైపుల విద్యుత్ దీపాలు వేశారు.



అయితే కబ్జాదారుల రోడ్డు స్థలం తమదని రిజిస్టేషన్ పత్రాలు తమ పేరునే ఉన్నాయని చెబుతూ సదరు రోడ్డుస్థలాన్ని కబ్జా చేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. ఈరోడ్డు అక్రమార్కుల చేతిలోకి వెళ్లకుండా ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించేందుకు రోడ్డును చూడాలని మెటల రోడ్డునై సిసి రోడ్డు వేయాలని స్థానిక ప్రజలు మున్సుపాల్టి అదికారులను కోరుతున్నారు.